

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 01, నవంబర్ 2026 16 పేజీలు

అందుబాటులో ఉండి.. సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ



2లో



పుష్కర పనుల్లో వేగం పెంచాలి

రోజువారీ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

ఏ రోజు పనులు ఆ రోజే నమోదు చేయాలి..

నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

అధికారులకు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశం

2లో

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: గోదావరి పుష్కరాలు-2027కు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్ల పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల కోసం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఏ రోజు చేపట్టిన పనుల వివరాలను ఆ రోజే రికార్డుల్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, గడువులోగా అన్ని పనులు పూర్తి చేసేలా శాఖలవారీగా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.గోదావరి పుష్కరాలు-2027 నేపథ్యంలో జిల్లాలో చేపట్టనున్న అభివృద్ధి పనులు, ఘాట్ల అభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై శనివారం ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఎండోమెంట్స్ కమిషనర్ హన్మంతరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

సింగరేణి కార్మికులకు పండగ కానుక

నవంబరు 5న ఖాతాల్లో దీపావళి బోనస్..

రూ.419 కోట్లు విడుదలకు ప్రభుత్వం నిర్ణయం..

38 వేల మందికి లబ్ధి.. ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.1,10,250..

నెల వ్యవధిలో రెండు బోనస్‌లతో కార్మికులకు ఆర్థిక ఊరట

గోదావరిఖని,ప్రభాత వార్త: సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరో పండగ కానుక ప్రకటించింది. దసరా సందర్భంగా లాభాల వాటా అందుకున్న కార్మికులకు దీపావళి బోనస్ కూడా చెల్లించనుంది. నవంబరు 5న కార్మికుల బ్యాంకు ఖాతాల్లో పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు (పీఎల్ఆర్) నగదును జమ చేయాలని ఉప ముఖ్య మంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. ఇందుకోసం రూ.419 కోట్లు కేటాయించగా, సంస్థలోని సుమారు 38 వేల మంది కార్మికులకు ప్రయోజనం కలగనుంది. అర్హతను బట్టి ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.1,10,250 అందనుంది.



2లో



త్యాగాల వెలుగులో..

కొవ్వొత్తుల ర్యాలీ

2లో

ప్రజా రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసుల సేవలు చిరస్మరణీయం

దేశవ్యాప్తంగా ఏడాదిలో 154 మంది పోలీసుల వీరమరణం..

అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా భారీ ప్రదర్శన

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలనే పణంగా పెట్టిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అసువులు బాసిన వీరుల సేవలను సమాజం ఎప్పటికీ మరువకూడదని పేర్కొన్నారు.

త్యాగాల వెలుగులో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజా రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసుల సేవలు చిరస్మరణీయం

దేశవ్యాప్తంగా ఏడాదిలో 154 మంది పోలీసుల వీరమరణం..

ఉమ్మడి కరీంనగర్‌లో 47 మంది అమరులు

అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా నగరంలో భారీ ప్రదర్శన

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలనే పణంగా పెట్టిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అసువులు బాసిన వీరుల సేవలను సమాజం ఎప్పటికీ మరువకూడదని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం రాత్రి కరీంనగర్ నగరంలో నిర్వహించిన భారీ కొవ్వొత్తుల ర్యాలీ త్యాగాలకు ప్రతీకగా నిలిచింది. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ తెలంగాణ చౌక్ నుంచి ప్రారంభమై పోలీస్ కమిషనరేట్ ఆవరణలోని అమరవీరుల స్థూపం వరకు కొనసాగింది. చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు కదం తొక్కారు. అమరుల త్యాగాలను స్మరిస్తూ నినాదాలు చేశారు. స్థూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి వీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రాంగణమంతా కొవ్వొత్తుల వెలుగులతో నిండిపోగా.. అమరుల సేవలను స్మరించుకుంటూ పలువురు భావోద్వేగానికి గురయ్యారు.

ఉమ్మడి కరీంనగర్‌లో 47 మంది అమరులు

ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా గత ఏడాది కాలంలో విధి నిర్వహణలో 154 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ప్రాణత్యాగం చేశారని తెలిపారు. వీరిలో తెలంగాణకు చెందిన ముగ్గురు ఉన్నారని వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఇప్పటివరకు 47 మంది పోలీసు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో వీరమరణం పొందారని గుర్తుచేశారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు, సమాజంలో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు పోలీసులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

పది రోజుల పాటు పలు కార్యక్రమాలు

అక్టోబర్ 21 నుంచి 31 వరకు నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పది రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు సీపీ వివరించారు. అమరవీరుల పరేడ్ నిర్వహించడంతో పాటు జిల్లాలోని 29 మంది అమరవీరుల కుటుంబ సభ్యులను సత్కరించి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దేశభక్తి, పోలీసు సేవల పట్ల అవగాహన పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించామని చెప్పారు. సైకిల్ ర్యాలీ, రక్తదాన శిబిరాలతో పాటు పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య పరీక్షల శిబిరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ప్రజల సహకారంతోనే మెరుగైన సేవలు

శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల ఒక్కరి బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని సీపీ పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అహర్నిశలు విధులు నిర్వర్తిస్తున్నారని, వారికి ప్రజలు సహకరించాలని కోరారు. చిన్నారులకు పోలీసు యూనిఫాం విలువ, దాని వెనుక ఉన్న బాధ్యత, త్యాగాల గురించి వివరించి భవిష్యత్తులో పోలీసు, ఇతర యూనిఫాం సేవల్లో చేరేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరి స్వామి, విజయ్‌కుమార్‌తో పాటు హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు మత పెద్దలు, పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమరుల త్యాగాలను సదా స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేయడంతో ర్యాలీ ముగిసింది.





పుష్కర పనుల్లో వేగం పెంచాలి

రోజువారీ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

ఏ రోజు పనులు ఆ రోజే నమోదు చేయాలి..

నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

అధికారులకు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: గోదావరి పుష్కరాలు–2027కు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్ల పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల కోసం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రతిరోజూ క్షేతస్థాయిలో పరిశీలించాలని, ఏ రోజు చేపట్టిన పనుల వివరాలను ఆ రోజే రికార్డుల్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, గడువులోగా అన్ని పనులు పూర్తి చేసేలా శాఖలవారీగా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.గోదావరి పుష్కరాలు–2027 నేపథ్యంలో జిల్లాలో చేపట్టనున్న అభివృద్ధి పనులు, ఘాట్ల అభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై శనివారం ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఎండోమెంట్స్ కమిషనర్ హన్మంతరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి ఇప్పటివరకు రూపొందించిన ప్రతిపాదనలు, చేపట్టిన పనులు, వాటి పురోగతి, అమలులో ఎదురవుతున్న సమస్యలను ప్రిన్సిపల్ సెక్రటరీ సమీక్షించారు. గోదావరి నదీ తీర ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని సూచించారు. ఘాట్ల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు, పార్కింగ్ స్థలాలు, వైద్య సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

నాణ్యతలో రాజీ వద్దు.. సమన్వయంతో ముందుకు

పుష్కరాల పనుల్లో జాప్యానికి ఆస్కారం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని శైలజా రామయ్యర్ సూచించారు. పనుల పురోగతిని ప్రతిరోజూ సమీక్షించడంతో పాటు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించాలని చెప్పారు. చేపట్టిన పనుల వివరాలు, పూర్తయిన పనులు, మిగిలిన పనుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని స్పష్టం చేశారు. నిర్మాణాల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడరాదని, నిర్దేశించిన గడువులోగా పనులన్నీ పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

పుష్కరాలకు పక్కా ప్రణాళిక

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ.. గోదావరి పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతిపాదిత అభివృద్ధి పనులు, వాటి పురోగతి, వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యలను ఉన్నతాధికారులకు వివరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రణాళికాబద్ధంగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఈఈ (పంచాయతీరాజ్), విద్యుత్ శాఖ అధికారులు, తహసీల్దార్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



అందుబాటులో ఉండి.. సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త : కార్యాలయ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని.. సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. సేవలపై ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కుల, ఆదాయం, నివాసం ఇతర ధృవీకరణ పత్రాల కోసం, రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే అర్జీదారులకు అందుబాటులో ఉండి.. సేవలు అందించాలని సూచించారు. భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి.. పకడ్బందీగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.



సింగరేణి కార్మికులకు పండగ కానున

నవంబరు 5న ఖాతాల్లో దీపావళి బోనస్..

రూ.419 కోట్లు విడుదలకు ప్రభుత్వం నిర్ణయం..

38 వేల మందికి లబ్ధి..

ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.1,10,250..

నెల వ్యవధిలో రెండు బోనస్‌లతో కార్మికులకు ఆర్థిక ఊరట

గోదావరిఖని,ప్రభాత వార్త: సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరో పండగ కానుక ప్రకటించింది. దసరా సందర్భంగా లాభాల వాటా అందుకున్న కార్మికులకు దీపావళి బోనస్ కూడా చెల్లించనుంది. నవంబరు 5న కార్మికుల బ్యాంకు ఖాతాల్లో పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు (పీఎల్‌ఆర్) నగదును జమ చేయాలని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. ఇందుకోసం రూ.419 కోట్లు కేటాయించగా, సంస్థలోని సుమారు 38 వేల మంది కార్మికులకు ప్రయోజనం కలగనుంది. అర్హతను బట్టి ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.1,10,250 అందనుంది.

అర్హత ఉన్నవారికే పూర్తి బోనస్.....

జాతీయ బొగ్గు వేతన ఒప్పందం (ఎన్‌సీడబ్ల్యూఏ) పరిధిలోని కార్మికులకు మాత్రమే ఈ బోనస్ వర్తించనుంది. అధికారులకు వర్తించదు. గత ఆర్థిక సంవత్సరంలో భూగర్భ గనుల్లో 190 పని దినాలు, ఓపెన్‌కాస్ట్, ఉపరితల విభాగాల్లో 240 పని దినాలు పూర్తి చేసిన వారికి పూర్తి బోనస్ అందుతుంది. అంతకంటే తక్కువ రోజులు పనిచేసిన వారికి పని దినాల ప్రాతిపదికన నిష్పత్తి ప్రకారం చెల్లిస్తారు. కనీసం 30 పని దినాలు పూర్తి చేసిన వారు అర్హులు.

నెలలో రెండుసార్లు బోనస్...

దసరా సందర్భంగా ఇప్పటికే కార్మికులకు లాభాల వాటా కింద సుమారు రూ.600 కోట్లు చెల్లించారు. తాజాగా దీపావళి బోనస్ కోసం మరో రూ.419 కోట్లు వెచ్చించనున్నారు. రెండు పండగల సందర్భంగా మొత్తం రూ.1,020 కోట్ల వరకు కార్మికులకు అందనున్నాయి. ఈ మేరకు నవంబరు 5న నగదు జమ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సంబంధిత పర్సనల్, ఫైనాన్స్ విభాగాల అధికారులను ఆదేశించారు. కార్మికులు బోనస్ మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు కొంత పొదుపు చేసుకోవాలని సూచించారు

గంజాయి సేవిస్తున్న ముగ్గురు అరెస్ట్ : చందుర్తి సీఐ రవీందర్

చందుర్తి: ప్రభాతవార్త గంజాయి సేవిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసే రిమాండ్ కు పంపినట్లు చందుర్తి సిఐ రవీందర్ తెలిపారు. చందుర్తి సర్కిల్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చందుర్తి సర్కిల్ పరిధిలోని చందుర్తి, రుద్రంగి కోనరావుపేట మండలాల్లో గంజాయి రవాణా, విక్రయాల వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నట్లు చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు. ఇదే క్రమంలో శుక్రవారం నిర్వహించిన తనిఖీలలో ముగ్గురు వ్యసనపరులను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గంజాయి అక్రమ దందాకు స్వస్తి చెప్పేందుకు ఒకవైపు విస్తృత తనిఖీలు చేపడుతూనే, మరోవైపు గంజాయి వినియోగదారులను (వ్యసనపరులను) సాంకేతికంగా పట్టుకోవడానికి నూతనంగా అందుబాటులోకి వచ్చిన "యూరిన్ టెస్ట్ ఈ జెడ్ స్టిట్ కీ డ్రగ్ స్ట్రీన్ కిట్లను" సమర్థవంతంగా వినియోగిస్తున్నామని సీఐ పేర్కొన్నారు. ఇందులో భాగంగా సనుగుల గ్రామ శివారులో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా సనుగుల గ్రామానికి చెందిన ఒక్క వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకున్నామని. సనుగుల గ్రామ జమ్మి గద్దె వద్ద కూడా పోలీస్ వారికి మరో ఇద్దరు మరుపాక గ్రామానికి చెందిన వ్యక్తులు అనుమానాస్పదంగా



కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురి కి యూరిన్ టెస్ట్ ఈ జెడ్ స్టిట్ కీ డ్రగ్ స్ట్రీన్ కిట్ల ద్వారా పరీక్ష చేయగా, వారి మూత్ర నమూనాలలో గంజాయిలోని ప్రధాన రసాయన పదార్థమైన టి సి హెచ్ (తేట్రాహైడ్రోకెన్నబినోల్) ఆనవాళ్లు ఉన్నట్లు ఖిపాజిటివ్ఖి అని తేలిందని.దీని ద్వారా వారు గంజాయి సేవించినట్లు తక్షణమే ప్రాథమికంగా నిర్ధారించి, అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి కోర్టుకు తరలించడం జరిగిందన్నారు.ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన చందుర్తి ఎస్సై రమేష్ స్టేషన్ సిబ్బందిని సీఐ రవీందర్ అభినందించారు.

ప్రజాధనం లెక్కలు చెప్పాల్సిందే....

మున్సిపాలిటీ నిధుల వినియోగంపై బీజేపీ ఆర్టీఐ దరఖాస్తు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధుల వివరాలు వెల్లడించాలని డిమాండ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విడుదలైన నిధులు, వాటి వినియోగంపై పూర్తి వివరాలు వెల్లడించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ టి. రమేష్‌కు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద ఫారం-ఏ ద్వారా దరఖాస్తు సమర్పించారు.బీజేపీ సుల్తానాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో నాయకులు ఈ దరఖాస్తు అందజేశారు. ఫిబ్రవరి 17, 2026 నుంచి నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇప్పటివరకు ఎంతమేర నిధులు విడుదలయ్యాయి? వాటిని ఏయే పనులకు కేటాయించారు? చేపట్టిన అభివృద్ధి పనులేమిటి? ఆయా పనులకు ఎంత ఖర్చు చేశారు? ప్రస్తుతం ఎంతమేర నిధులు మిగిలి ఉన్నాయి? అనే వివరాలను అందించాలని కోరారు.ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు మాట్లాడుతూ ప్రజల సొమ్ము ప్రజల అభివృద్ధికి ఎంతవరకు వినియోగించారో తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందన్నారు.మున్సిపాలిటీలో చేపడుతున్న



అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల కేటాయింపు, ఖర్చుల వివరాల్లో పారదర్శకత ఉండాలని పేర్కొన్నారు. ప్రజాధనం వినియోగంపై అధికార యంత్రాంగం జవాబుదారీగా వ్యవహరించాలన్నారు. అభివృద్ధి పనుల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిధుల వినియోగంపై స్పష్టత రావాలనే ఉద్దేశంతోనే సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరినట్లు తెలిపారు. ప్రజాధనానికి సంబంధించిన లెక్కలు ప్రజల ముందు ఉంచాలని, అభివృద్ధి పనులపై పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లంక శంకర్, బీజేపీ జిల్లా కోశాధికారి కామిని రాజేంద్రప్రసాద్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు చిట్టవేణి సదయ్య, ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు భూసారపు సంపత్, గజబింకర్ పవన్, నాయకులు బుర్ర సతీష్ గౌడ్, పేరుక రమేష్, అరవింద్ రెడ్డి, అమీరిశెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యా సేవా కార్యక్రమంలో పాల్గొంటే సస్పెన్షన్ ఎందుకు?

కాంగ్రెస్ నాయకుల మీడియా సమావేశం

శుభవంశీపై చర్యలను వెనక్కి తీసుకోవాలని మంత్రి కి విజ్ఞప్తి

పెద్దపల్లి, ప్రభాతవార్త: పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేపట్టిన సేవా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు శుభవంశీపై సస్పెన్షన్ విధించడాన్ని పలువురు పార్టీ నేతలు తప్పుబట్టారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రామగిరి మండల పర్యటనలో భాగంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ కొయ్యూరు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, బెంచీలు పంపిణీ చేశారని తెలిపారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారని పేర్కొన్నారు. అయితే ఇందులో పాల్గొన్న శుభవంశీపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవడంతో పాటు పార్టీ తరపున లేఖలు జారీ చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీ నిర్వహించిన విద్యా సేవా కార్యక్రమాన్ని అభినందించాల్సింది పోయి, అందులో పాల్గొన్న నాయకులపై చర్యలు తీసుకోవడం సమంజసం కాదని ప్రశ్నించారు. ప్రజాసేవా కార్యక్రమాలకు రాజకీయ భేదాలను ఆపాదించకుండా వాటిని ప్రోత్సహించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఐటీ శాఖ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు తదితర నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని గుర్తుచేశారు. పార్టీ ఐక్యతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయంలో ఇలాంటి చర్యలు విభేదాలకు దారితీస్తాయని అభిప్రాయపడ్డారు. మంత్రి ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని శుభవంశీపై తీసుకున్న సస్పెన్షన్ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, వెనక్కి తీసుకునేలా చూడాలని కోరారు. దళిత, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని, ప్రజా సంక్షేమం కోసం మంత్రి, ఎమ్మెల్యేలు, ఎంపీలు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. సేవా కార్యక్రమాలకు పార్టీలకతీతంగా మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ శ్రేణులంతా ఐక్యంగా



ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహనీయుల ఆశయ సాధన సంఘం నాయకుడు బొంకూర్ కైలాసం, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు కుక్క చంద్రమోళి, మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సజ్జాద్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్, మాజీ ఎంపీటీసీ మాటూరి రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పలకల సాగర్ రెడ్డి, పిట్టల రాజు, వార్డు సభ్యుడు పల్లె ప్రశాంత్, కొల అనిల్, తాజుద్దీన్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్థితిగతులను బట్టి రిజర్వేషన్లు అమలు చేయాలి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త

కుటుంబ ఆర్థిక స్థితిగతులను బట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని మత్స్య కార్మిక సహకారం సంఘం రాష్ట్ర నాయకుడు సడవేన చెన్నకేశవులు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి, కడునిరుపేదలను గుర్తించి, రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయారు కోటీశ్వరులు కూడా రిజర్వేషన్లు అనుభవిస్తూ ఇంకా కోటీశ్వరులు అవుతుంటే, నిరుపేదలకు రిజర్వేషన్ల ఫలాలు దక్కడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆర్థిక స్థితిగతులనుప్రామాణికంగా తీసుకొని వర్గాలుగా విభజించి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అప్పుడే అట్టడుగున ఉన్న నిజమైన పేదోడికి న్యాయం జరుగుతుందన్నారు. నిరుపేదలకు రిజర్వేషన్ ఫలాలు దక్కినప్పుడే ఈ దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతులుబాగుపడుతాయన్నారు. ప్రభుత్వం ఈ విషయమై పునరాలోచన చేయాలని అన్నారు.

నేరాలు-దారుణాలు

బావిలో పడి వృద్ధుడు మృతి..

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



ఇల్లందకుంట, ప్రభాతవార్త: ఇల్లందుకుంట మండలం శ్రీరాములపల్లి ఇంటి ఆవరణలో ఉన్న బావిలో ప్రమాదవశాత్తు పడి ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన శ్రీరాములపల్లి గ్రామం లో చోటుచేసుకుంది. మృతుడి కుమారుడు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన బోగ వీరస్వామి (83), వృద్ధాప్యంతో పాటు కంటి చూపు మందగిం చడంతో ఈ నెల 30వ తేదీ సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో తన ఇంటి ఆవరణలో ఉన్న బావిలో ప్రమాదవశాత్తు పడి ఆయన మృతి చెందారు. శనివారం మృతుడి కుమారుడు బోగ సూర్యప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇల్లందకుంట పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

చెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి గాయాలు

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండల కేంద్రానికి చెందిన బండారి శ్రీనివాస్ గౌడ్ అనే గీత కార్మికుడు శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు ఈత చెట్టు పై నుండి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు, ఈ సంఘటనలో అతని చేయి విరిగింది, పలుచోట్ల గాయపడ్డ శ్రీనివాస్ ను వెంటనే స్థానిక గీత కార్మికులు జగిత్యాల ఆసుపత్రికి తరలించారు,కాగా, గాయపడిన శ్రీనివాస్ కు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి ఆదుకోవాలని మల్యాల గీతా కార్మిక సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్ కోరారు,

ఘనంగా కొమ్మ మల్లయ్య పదవీ విరమణ సన్మాన సభ..

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని కొలనూర్ లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా సుదీర్ఘకాలం సేవలం దించిన కొమ్మ మల్లయ్య పదవీ విరమణ సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల కొలనూరులో ఘనంగా సన్మాన సభ నిర్వహిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. యేసుదాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో అనిల్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రమేష్, గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య, ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి ముఖ్య అతిథులు గా హాజర య్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడు తూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, కొమ్మ మల్లయ్య తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో విధులు నిర్వహించి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధు లు, పాఠ శాల సిబ్బంది, బంధుమిత్రులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొమ్మ మల్లయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు.



పేరు మార్పు

మనవి ఏమనగా చిర్ర రజిత, భర్త. రమణాకర్, నివాసం: నామాపూర్ గ్రామము, పెగడపల్లి మండలం, జగిత్యాల జిల్లాకు చెందిన, నా కుమారుడి పేరు జనన ధృవీకరణ పత్రంలో చిర్ర హియాన్స్ అని నమోదు కాబడినది. కాని వాస్తవముగా నా కుమారుడి పేరు చిర్ర వేదాన్స్‌గా పేరు మార్పిడి చేయాలని నిర్ణయించుకోవడం అయినది.

కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్

వి. సునీతారాణి సస్పెన్షన్

కోరుట్ల, ప్రభాతవార్త :



విధుల నిర్వహణలో నిరక్ష్య్ం, పరిపాలనా పర్యవేక్షణలో వైఫల్యం, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన కారణాలతో కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. సునీతారాణిని తక్షణమే సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ 31న జిల్లా కలెక్టర్ కోరుట్ల ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా, సూపరింటెండెంట్ సంబంధిత సమర్థ అధికారి నుంచి ముందస్తు అనుమతి పొందకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. ఆసుపత్రి పరిపాలన, సిబ్బంది పర్యవేక్షణ, రోగులకు నిరంతర వైద్యసేవలు అందేలా చూడాల్సిన బాధ్యత కలిగిన అధికారి స్వయంగా అనుమతి లేకుండా గైర్హాజరు కావడాన్ని ఉత్తర్వుల్లో తీవ్రంగా పరిగణించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందిలో దాదాపు సగం మందికి ఒకేసారి సెలవులు మంజూరు చేసినట్లు గుర్తించారు. ఆసుపత్రి సేవలు నిరాటంకంగా కొనసాగేందుకు అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడకుండా సెలవులు మంజూరు చేయడం పరిపాలనా నిరక్ష్యాన్ని, పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రజలకు అత్యవసరమైన వైద్యసేవలు అందించే ప్రభుత్వ ఆసుపత్రిలో తగినంత మంది వైద్యులు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండటం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గుర్తించిన లోపాల తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, చేపట్టనున్న క్రమశిక్షణ చర్యల దృష్ట్యా డాక్టర్ వి. సునీతారాణిని సస్పెన్షన్‌లో ఉంచారు.క్రమశిక్షణ చర్యలు ముగిసే వరకు, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. సస్పెన్షన్ కాలంలో జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యస్థానాన్ని విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

దేశ ఐక్యతకు, సమగ్రతకు సర్దార్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బాలాజీ రోడ్ రామ్‌నగర్ చౌరస్తా లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ్ నారాయణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కస్తూరి లక్ష్మీ్ నారాయణ, మాడవేడి నరేష్ లు మాట్లాడుతూ భారతదేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. స్వాతంత్రం అనంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు పటేల్ అని కొనియాడారు. ఆయన జీవితం నేటి తరానికి దేశభక్తి, కర్తవ్యనిష్ఠ, ఐక్యతకు గొప్ప స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్ ,చెట్లపల్లి సాగర్, మ్యకల గణేష్ , ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ, తాళ్ల పెళ్లి శ్రీనివాస్, గోనెల రాజశేఖర్ కార్యదర్శులు బాల్క ప్రేమ్ సాగర్, చిట్యాల రాజేంద్ర కుమార్, నారవేణి విజయ్ ఒళ్ళుజి నాగేష్ రాధారావు సత్యనారాయణ, ఉప్పులూటి రాఘవులు, గోనే రాజారాం సీనియర్ నాయకులు సాడిగే మహేష్, బీజేవైఎం అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మామిడి మల్లేష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా మీడియా కోకన్వీనర్ దామా శ్రావణ్ కుమార్ బిజెపి ,బీజేవైఎం నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దేశానికి ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

కోరుట్ల, ప్రభాతవార్త :



భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. దేశాభివృద్ధికి పేదల సంక్షేమానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని, దేశ తొలిమహిళ ప్రధానిగా ఇందిరాగాంధీ దృఢమైన నాయకత్వాన్ని అందించారని తెలిపారు బ్యాంకుల జాతీయీకరణ రాజభరణాల రద్దు వంటికీలక నిర్ణయాలతో సామాజిక ఆర్థిక మార్పులకు బాటలు వేశారని గుర్తుచేశారు. పేదరిక నిర్మూలన లక్ష్య్ంగా ఆమె ఇచ్చిన గరీబీ హటావో నినాదం ప్రజలకు ఆశ నింపిందని, దేశ ఐక్యత సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఇందిరా గాంధీ ఆశాలను ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత, పెరుమాళ్ళ సత్యనారాయణ, కొంతం రాజం, ఎడ్ల రమేష్, తోట గంగాధర్, మేడిపల్లి శేఖర్ రెడ్డి, తెడ్డు విజయ్, ఎంబెరి సత్యనారాయణ, దండవేణి వెంకటేష్, గొడికే రాజకిషన్, మాజీ కౌన్సిలర్ లు రియాజ్, పండిత్ రాజేశ్వర్, మాసాపూర్ వెంకటేశ్వరరావు, పిసరి అశోక్, ఎడ్ల గణేష్, ప్రశాంత్, నామతాబాద్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

జాతీయ వాదులు ఏకం కావాలి

.జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



విదేశీ భావజాలంతో మన దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న శక్తులను ఎదుర్కునేందుకు జాతీయ వాదులు ఏకం కావాలని "జాతీయ వాదుల సంగమం" స్టీరింగ్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి నాయకులతో హైదరాబాద్ లో నవంబర్ 3న నిర్వహించనున్న జాతీయ వాదుల సంగమం" పోస్టర్ ను శనివారం జగిత్యాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూర్వ ఎబివిపి నాయకులు మ్యాన మహేష్,మురళీ,పిల్లి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించి ఏబీవీపీ జాతీయ కార్యదర్శిగా పనిచేసిన కాసం వెంకటేశ్వర్లు ఇటీవల భారతీయ జనతా పార్టీ కర్ణాటక రాష్ట్ర సహ ఇన్చార్జిగా నియామకం అయిన సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాదులో "జాతీయవాదుల సంగమం" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలలో ఏబీవీపీలో పనిచేసిన విద్యార్థి నాయకులతో పాటు వివిధ సంస్థలలో పనిచేస్తున్న జాతీయవాదులను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పూర్వ ఏబీవీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, ఇతర జాతీయ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యే ఈ కార్యక్రమంలో ప్రస్తుతం దేశంలో జరుగుతున్న వివిధ పరిణామాలపై చర్చించనున్నట్లు తెలిపారు. విద్యార్థి ఉద్యమాల పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న శక్తుల పట్ల ప్రజలను జాగృతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షి్ంచుకునేందుకు జాతీయవాదులు ఏకం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పూర్వ ఏబీవీపీ నాయకులు ఏసీఎస్ రాజు, గండ్ర ప్రసాదరావు, సంపూర్ణ చారి, ఓరుగంటి చంద్రశేఖర్, లక్ష్మారెడ్డి,జున్ను రాజేందర్, చింతల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కళాకారుల జిల్లా మహాసభను విజయవంతం చేయండి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.



.తెలంగాణ కళాకారుల మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ కళాకారుల వేదిక కమిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జగిత్యాల జిల్లా ఇంచార్జ్ బొమ్మరవేణి రాజేశం. శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూనవంబరు 1 ఆదివారం రోజున కళాకారులందరూ ఉదయం తొమ్మిది గంటలకే జగిత్యాల జిల్లా కేంద్రాల్లోని భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్ కు చేరుకోవాలన్నారు. జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల రామాయణ, మహాభారత, యక్షగాన,భజన, కోలాటం తదితర కళాకారులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. కళాకారుల సంక్షేమం, కళల పరిరక్షణ, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో నిర్వహించబోయే సామాజిక కార్యక్రమాల తోపాటు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ముందుగా రాష్ట్ర నాయకుల సందేశాలు,తదనంతరం జిల్లా మండల గ్రామ కమిటీలు వేయడం జరుగుతుందన్నారు.. ఈ సందర్భంగా వచ్చిన కళాకారులు అందరికీ మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

కోరుట్ల వార్త



కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

వైద్యులతో సమీక్షి ంచిన కలెక్టర్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, వైద్య సిబ్బంది హాజరు, మందుల లభ్యత తదితర అంశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్యం కోసం వచ్చే ప్రజల పట్ల వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి రోగికి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని, విధుల పట్ల నిరక్ష్య్ం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని, ఆసుపత్రులలో పారిశుద్ధం, రోగులకు అవసరమైన సౌకర్యాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జివాకర్ రెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ వి .రాఘవేంద్ర ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని బిర్యానీ సెంటర్లు, టిఫిన్ సెంటర్లో, స్వీట్ హౌస్ లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీన పరుచుకొని 16వేలు జరిమానాలు విధించడంతో పాటు అవగాహన కల్పించారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చెయ్యని దుకాణా దారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమీషనర్ రాఘవేంద్ర మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, హేమంత్, మున్సిపల్ జవాన్ చిట్యాల రమేష్, చంద్రప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు

కార్మికుల అండ ఏఐటీయూసీ జెండా

ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు సుతారి రాములు

కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త :



కార్మికుల హక్కులకై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను తిప్పికొట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర నేత సుతారి రాములు కార్మిక శ్రేణులకు పిలుపునిచ్చారు శనివారం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ హమాలీ కార్మికుల అడ్డాల వద్ద ఏఐటీయూసీ జెండాలు ఎగురవేసి కార్మికులకు దశ దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న బొంబాయి నగరంలో ఏర్పడి 107 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపారు భారతదేశంలో మొట్టమొదటిది యూనియన్ గాఏఐటీయూసీ ఏర్పడిందన్నారు. 8 గంటల పని దినం కోసం కనీస వేతనాల కోసం ప్రావిడెంట్ ఫండ్ బోనస్ కరువు భత్యం కనీస పెన్షన్ చట్టాలను తెచ్చిన ఘనత ఏఐటీయూసీ కి ఉందన్నారు. నేడు కేంద్రంలో కార్మిక వర్గాన్ని దోపిడీ చేసే విధంగా శ్రమను దోచుకునే విధంగా చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడలుగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూనియన్ హమాలీ వర్కర్స్, యూనియన్ మున్సిపల్ వర్కర్స్, యూనియన్ కార్మికులు ఎన్నం రాధా అందే వంశీకృష్ణ, రామిల్ల రాంబాబు, ఎండి సమీర్, సాయిబాబా, రాజ్ కుమార్, రాగుట్ల సాయి, శ్రీకాంత్, గంగారం, నరసింహులు, సాయిలు, సుగుణ, రమేష్, బదిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

రెమిడియేషన్, ఖాన్ అకాడమీ తరగతులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష దిశానిర్దేశం.. 7 మండలాల ఎంఈఓలు, హెచ్ఎంలకు శిక్షణ కార్యక్రమం





పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి, అవసరమైన బోధన అందించడం ద్వారా విద్యా ప్రమాణాలను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 7 మండలాల ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు ఏర్పాటు చేసిన ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. రెమిడియేషన్, ఖాన్ అకాడమీ, ఎఫ్ఎల్ఎన్ తరగతుల నిర్వహణను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. తెలుగు, ఆంగ్లం, గణితంలో విద్యార్థుల వెనుకబాటును అధిగమించేందుకు నిర్వహిస్తున్న రెమిడియేషన్ తరగతుల ఫలితాలను సమీక్షించాలని, ఖాన్ అకాడమీలో అందరి రిజిస్ట్రేషన్లు పూర్తిచేసి డిజిటల్ అభ్యసన పురోగతిని పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బోధనలో పాటించాల్సిన విధానాలను వివరించారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారిగా కాకుండా ఫెసిలిటేటర్లుగా ఉండాలని, విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను స్వయంగా వివరించేలా తరగతులను నిర్వహించాలని చెప్పారు. వినడం, మాట్లాడడం, చదవడం, సృజనాత్మక రచన వంటి భాషా సామర్థ్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గణితంలోని కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం అనే 4 ప్రాథమిక ప్రక్రియలపై ప్రతి విద్యార్థికి 100 శాతం పట్టు వచ్చేలా బోధించాలని, విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని పేర్కొన్నారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన స్ఫూర్తితో ఉన్నత పాఠశాలల్లోనూ మెరుగైన ఫలితాల కోసం కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయుల తరగతి బోధనను పరిశీలిస్తూ విద్యా ప్రమాణాల పెంపునకు చర్యలు తీసుకోవాలని ఎంఈఓలు, హెచ్ఎంలకు సూచించారు. అనంతరం పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల అభ్యసన పురోగతిపై అధికారులు చర్చించగా, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం, ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్‌పై డీఆర్‌పీలు వివరించారు. ఈ శిక్షణలో జిల్లా ఏఎంఓ డా. పి.ఎం. షేక్, పెద్దపల్లి ఎంఈఓ సురేంద్ర కుమార్, సుల్తానాబాద్, శ్రీరాంపూర్, ఓదెల, ధర్మారం, జూలపల్లి, ఎలిగేడు మండలాల ఎంఈఓలు, హెచ్ఎంలు, ఆలోకిట్ ప్రతినిధులు ప్రమోద్, అంజద్, సమీద్, స్కూల్స్ ఇన్‌స్పెక్షన్ టీమ్ లీడర్ సి.హెచ్. ఆగయ్య, డీఆర్‌పీలు గడ్డం జగదీశ్వర్, కృష్ణమోహన్, జె. శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్, రమేష్, మంజుల, జ్యోతి, కిరణ్, కృష్ణారెడ్డి, దేవేందర్, రవి, పుష్పలత, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు పెద్దపల్లిలో ముందస్తు ప్రణాళిక..!

జిల్లా పౌర సంబంధాల అధికారిణి బి. తిరుమల వెల్లడి

జల సంరక్షణ పనులు, ప్రత్యామ్నాయ సాగు, తాగునీటి భద్రతకు చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రానున్న ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పెద్దపల్లి జిల్లాలో నీటి సంరక్షణతో పాటు వ్యవసాయం, గ్రామీణ ఉపాధి, తాగునీటి భద్రతకు సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారిణి బి. తిరుమల వెల్లడించారు. వర్షపాతంలో లోటు, భూగర్భ జలాల తగ్గుదల కారణంగా భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందుగానే కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణ రావు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మార్గదర్శకత్వంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ చర్యలను పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, నీటిపారుదల, తాగునీరు, విద్యుత్ శాఖలను భాగస్వామ్యం చేస్తూ రైతుల పంటల రక్షణ నుంచి గ్రామాల జల భద్రత వరకు ప్రణాళిక అమలు చేస్తున్నట్లు వివరించారు. జూన్ 1 నుంచి అక్టోబర్ 27 వరకు జిల్లాలో 863 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, సాధారణంగా కురవాల్సిన 940.9 మిల్లీమీటర్లతో పోలిస్తే 8 శాతం తక్కువగా ఉందని తెలిపారు. మొత్తం 14 మండలాల్లో 10 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదుకాగా, జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్, మంథని మండలాల్లో వర్షాల లోటు ఉందన్నారు. జూలైలో 42 శాతం అధిక వర్షపాతం నమోదైనప్పటికీ ఆగస్టులో 51 శాతం తక్కువగా కురిసిందని, అక్టోబర్ 27 వరకు అన్ని మండలాల్లో వర్షపాతం నమోదు కాలేదని వెల్లడించారు. అందువల్ల వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకోవడం, భూగర్భ జలాలను పెంచడం అత్యవసరమని పేర్కొన్నారు. తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా వీబీజీ రామ్‌జీ పథకం కింద 1,144 ఫామ్ పాండ్లు, 7,890 వ్యక్తిగత ఇంకుడు గుంతలు, 230 సామూహిక సోక్ పిట్లు, 65 రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. పొలాల్లో ఫామ్ పాండ్లు నిర్మించి వర్షపు నీటిని నిల్వ చేయడం, బోర్ల వద్ద రీఛార్జ్ నిర్మాణాల ద్వారా నీటిని భూమిలోకి ఇంకించడం, ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ద్వారా జల వనరులను పెంపొందించనున్నట్లు వివరించారు. వచ్చే వర్షాకాలం నాటికి సాధ్యమైనన్ని పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. వీబీజీ రామ్‌జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడంతో పాటు శాశ్వత నీటి సంరక్షణ నిర్మాణాలను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 263 గ్రామ పంచాయతీల పరిధిలో పనులను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 1.18 లక్షల జాబ్ కార్డులు జారీ చేయగా 2.38 లక్షల మంది కార్మికులు నమోదయ్యారని తెలిపారు. వారిలో 1.06 లక్షల మంది ప్రస్తుతం క్రియాశీలంగా ఉన్నారని వెల్లడించారు. గ్రామాల్లో కూలీలకు పని కల్పించడంతో పాటు ఫామ్ పాండ్లు, సోక్ పిట్లు, బోర్‌వెల్ రీఛార్జ్, నీటి నిల్వ నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేయాలని, అధిక నీరు అవసరమయ్యే వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచిస్తున్నట్లు తెలిపారు. గత రబీలో 2,43,601 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ప్రస్తుత రబీకి 1,53,586 ఎకరాల్లో సాగు చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. దీంతో సుమారు 90,015 ఎకరాలు బీడుగా మిగిలే అవకాశం ఉందన్నారు. తక్కువ నీటితో పండే జొన్న, సజ్జ, రాగి, కంది, పెసర, మినుము, నువ్వులు, వేరుశెనగ, పొద్దుతిరుగుడు, ఆముదం పంటలను ప్రోత్సహించనున్నట్లు వివరించారు. బెండ, గోరుచిక్కుడు, అలసంద వంటి కూరగాయల సాగుపైనా దృష్టి సారించామని తెలిపారు. నీటి వసతి లేని ప్రాంతాల్లో వరి సాగు వల్ల భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. ఉద్యాన పంటల సాగును గత ఏడాదిలోని 726 ఎకరాల నుంచి 1,490 ఎకరాలకు పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగుతో పాటు డ్రిప్, స్ప్రింక్లర్, మల్చింగ్ పద్ధతులను ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు నీరు అందించేందుకు ఎస్ఆర్ఎస్పీ నుంచి విడుదలైన నీటితో 2,12,036 ఎకరాల వరి ఆయకట్టులో సుమారు 60 శాతానికి నీరు చేరిందని తెలిపారు. వేసవిలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 17.62 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక పరిశీలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. జిల్లాలోని 373 ఆవాసాల్లో 353 సురక్షితమైనవిగా గుర్తించామని, మిగిలిన ప్రాంతాల్లో సమస్యలను ముందుగానే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తాగునీటి సమస్యలపై ఫిర్యాదులకు 1916 టోల్‌ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. వ్యవసాయానికి సగటున 12 గంటల పాటు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ పనిచేయకపోతే అదే రోజు మార్చేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశారని, గత రెండేళ్లలో 862 కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, 35 కొత్త 11 కేవీ ఫీడర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. రానున్న యాసంగి, వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తున్నట్లు వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావం, ఆరుతడి పంటల సాగు, నీటి పొదుపు, విద్యుత్ ఆదాపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రెండు బృందాలుగా గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు బి. తిరుమల తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తన ఆధ్వర్యంలో పనిచేస్తున్న కళాకారులు ఆటపాటలు, కళారూపాల ద్వారా ప్రజలకు ముందస్తు జాగ్రత్తలను వివరిస్తున్నారని చెప్పారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచడం, నీటిని పొదుపుగా వినియోగించడం, రైతుల ఆదాయాన్ని కాపాడటం, గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడం ద్వారా ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని ఆమె వివరించారు.



జిల్లాస్థాయి క్రీడా పోటీలలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

మల్యాల, ప్రభాతవార్త:

పి ఎం శ్రీ జగిత్యాల జిల్లా స్థాయి క్రీడా పోటీలలో మల్యాల మండలం నూకపల్లి మోడల్ స్కూల్, కళాశాల కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు, శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కే ఎన్ ఆర్ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి ఖో ఖో పోటీలలో పాఠశాల చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సంపాదించారు, ఈ సందర్భంగా విజేతలకు జిల్లా విద్యాధికారి రాము ట్రోఫీ అందజేయగా, ఎంఈఓ జయసింహారావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య, ఫిజికల్ డైరెక్టర్ మల్యాల రమేష్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు,



బాలలపై వేధింపుల నివారణకు సమష్టి బాధ్యత

అదనపు జిల్లా న్యాయమూర్తి స్వప్న రాణి సురక్షిత్ బచ్పన్ అభియాన్‌లో భాగంగా సదస్సు పోక్సో చట్టం, బాలల రక్షణ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన

పెద్దపల్లి, ప్రభాతవార్త: బాలల హక్కులను కాపాడటంతో పాటు వారిపై జరిగే లైంగిక వేధింపులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అదనపు జిల్లా న్యాయమూర్తి స్వప్న రాణి సూచించారు. సురక్షిత్ బచ్పన్ అభియాన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పెద్దపల్లి మండలం నిమ్మనపల్లిలోని పల్లవి స్కూలులో ఆమె అధ్యక్షతన న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోక్సో చట్టం 2012లోని ముఖ్యాంశాలు, బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. బాలలపై లైంగిక వేధింపులు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, వారికి అందుబాటులో ఉన్న రక్షణ వ్యవస్థల గురించి అవగాహన కల్పించారు. బాలల రక్షణకు సంబంధించిన ఫిర్యాదులు, సహాయం కోసం 1098 నంబర్‌కు, న్యాయ సేవల కోసం 15100 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయవచ్చని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, సంకీర్తన, కల్చరల్ సెక్రటరీ నరేష్, మహిళా న్యాయవాదుల విభాగం ప్రతినిధులు శరత్, ఝాన్సీ, డిసిపిఓ సిబ్బంది రామ, కల్పన, శ్యామల, పల్లవి స్కూల్ కరస్పాండెంట్ శోభారాణి, ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన నెరువట్ల రామస్వామి కుమారుడు నేరువట్ల శ్రీకాంత్ అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఆ కుటుంబానికి జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి 3000/ రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,ఎస్సీ కుల పెద్ద మనుషులు నెరువట్ల శంకరయ్య,మొదుంపల్లి భూమయ్య,మల్యాల కొమురయ్య,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు నెరువట్ల ఆనంద్,నెరువట్ల రాజయ్య,బెజ్జంకి సంతోష్, నెరువట్ల శేఖర్ నెరువట్ల రవి వీరు అందరూ జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డికి ఆర్థిక సాయం చేసినందుకు ప్రత్యేక



ఇందిరాగాంధీ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయం

శక్తిస్థల్‌లో ఘనంగా నివాళులర్పించిన మెటుపల్లి కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూదరి రాము గౌడ్.

మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:

ఇందిరాగాంధీ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయంశక్తిస్థల్‌లో ఘనంగా నివాళులర్పించిన మెటుపల్లి కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూదరి రాము గౌడ్.మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలోని శక్తిస్థల్‌లో మెటుపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూదరి రాము గౌడ్‌ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. బ్యాంకుల



జాతీయీకరణ, హరిత విప్లవానికి ప్రోత్సాహం, దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేయడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో భారతదేశానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు .తెలంగాణ ప్రాంత అభివృద్ధి, స్థానికుల హక్కులకు సంబంధించిన అంశాలు కూడా ఆమె పాలనా కాలంలో జాతీయ స్థాయిలో ప్రాధాన్యత పొందాయని, 1973లో ఆరు సూత్రాల పథకం అమలుకు ఆమె ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుందని గుర్తుచేశారు.పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆమె చూపిన చిత్తశుద్ధి, ధైర్యసాహసాలు నేటి తరానికి ఆదర్శమని, ఆమె ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పూదరి రాము గౌడ్ పేర్కొన్నారు.

మెట్‌పల్లిలో ఘనంగా హరే కృష్ణ నగర సంకీర్తన, దీపోత్సవం

మెట్ పల్లి అర్బన్, ప్రభాతవార్త

:మెట్‌పల్లి పట్టణంలో ఇస్కాన్ బంజారాహిల్స్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో హరే కృష్ణ నగర సంకీర్తన, దీపోత్స వ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీల ప్రభుపాదుల ఆశయాలకు అనుగుణంగా హరే కృష్ణ భక్తుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు నగర సంకీర్తన నిర్వహించగా, రాత్రి 7.30 గంటల నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దీపోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు హరినామ సంకీర్తనతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో రాసమండల ప్రభుజీ, తేజస్వి చైతన్య ప్రభుజీ భగవద్భక్తి, ఆధ్యాత్మిక జీవన విధానం, నైతిక విలువల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రవచనాలు అందించారు. దీపోత్స వంలో వందలాది మంది భక్తులు పాల్గొని దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక



పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇస్కాన్ బంజారాహిల్స్ అనుబంధ సంస్థ అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఐక్య విద్య కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టారు. పిల్లలకు సాధారణ విద్యతో పాటు నైతిక, సామాజిక, ఆధ్యాత్మిక విలువలను అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

మూలారాంపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండలంలోని మూలారాంపూర్ గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రమేష్ మాట్లాడుతూ.. సమాజంలో పౌరులందరూ సమానమేనని, ఎవరినీ అంటరానివారిగా చూడరాదని అన్నారు. ఇతరుల హక్కులను భంగం కలిగించే చర్యలకు పాల్పడరాదని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాస్యప్రియ, కార్యదర్శి ప్రసాద్, ఎస్సీ బాలుర వసతిగృహ సంక్షేమ అధికారి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వాల్గొండలో బీజేపీ 'చాయ్ పే చర్చ':

దేశంలో అలజడులు సృష్టిస్తున్న కాంగ్రెస్‌పై ధ్వజం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'చాయ్ పే చర్చ' కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుట్రలపై బీజేపీ శ్రేణులు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనురావు, పూదరి అరుణ, పడ్డేపల్లి శ్రీనివాస్, నరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం విశ్వగురువుగా ఎదుగుతుంటే, ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు విదేశీ శక్తులు మరియు దేశద్రోహులతో చేతులు కలిపి ఢిల్లీ వేదికగా అస్థిరతకు తెరలేపారని ఆరోపించారు. అమాయక విద్యార్థులను రెచ్చగొడుతూ అధికార మార్పిడి కోసం కాంగ్రెస్ చేస్తున్న దొడ్డిదారి ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల ప్రతినిధులు ఎర్ర లక్షి ్మ, శేఖర్ రెడ్డి, పందిరి నాగరాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ఎర్ధండి గ్రామ పంచాయతీలో ఎంపీఓ తనిఖీలు

ఇందిరమ్మ ఇళ్ల జాబితా పరిశీలన.. పారిశుధ్య పనులపై సమీక్ష

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్ధండి గ్రామ పంచాయతీని ఎంపీఓ రామకృష్ణ రాజు శుక్రవారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత (ఎల్.1) జాబితాపై విచారణ చేపట్టారు. గ్రామంలో కొనసాగుతున్న పారిశుధ్య కార్యకలాపాలను పరిశీలించి, నూతనంగా నిర్మిస్తున్న ఇంకుడు గుంతల పనుల పురోగతిని సమీక్షి ంచారు.గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బూర్ల నిరోషా, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త



:మెట్‌పల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, ఆసుపత్రిని ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆసుపత్రి ఏర్పాట్లపై మెట్ పల్లి లో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు, ఇతర వసతులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రారంభం అనంతరం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి నాణ్యమైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్ల్ల వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆసుపత్రిలో పారిశుద్ధం, రోగులకు అవసరమైన సౌకర్యాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీఓ నరసింహారావు, కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ సాజిద్ అహ్మద్, వైద్యులు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కి ఘన నివాళులు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త



:భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శనివారం మెట్‌పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ రైస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపాలిటీ సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలు, ధైర్యసాహసాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో శనివారం భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికిపూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఖుతుబొద్దీన్ పాషా మాట్లాడుతూ.. దేశానికి విశేష సేవలందించిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో ఆమె సేవలు చిరస్మరణీయమని, ఐరన్ లేడీ ఆఫ్ ఇండియాగా ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, పట్టణ ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు సమీర్ సర్కార్, ఎండీ అన్వర్, ఎన్ఎస్‌యూఐ నాయకులు రిజ్వాన్, రియాన్, ముదసీర్, ముస్తఫా, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ.. భారతదేశ తొలి మహిళా ప్రధానిగా, మూడవ ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశానికి విశేష సేవలందించారని కొనియాడారు. ఉక్కు మహిళగా పేరుగాంచిన ఆమె పేద ప్రజల సంక్షేమం కోసం అనేక ప్రత్యేక సంస్కరణలు చేపట్టారని, దేశాన్ని వివిధ రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. భారత రాజకీయాల్లో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో 22వ వార్డు బీసీ ఇన్‌చార్జి ఆరెల్లి కుమార్, 13వ వార్డు కాంగ్రెస్ నాయకుడు కొమ్ముల సంతోష్ రెడ్డి,ఆకుల రాము, చింతలపేట గ్రామ మాజీ వి.డి.సి. చైర్మన్ ముక్కెర మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతలకు మతిస్థిమితం లేదు సూర దేవరాజు ధ్వజం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

బీఆర్ఎస్ నాయకులు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, వారు వెంటనే ఆసుపత్రిలో చూపించుకోవాలని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు ఎద్దేవా చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కేసీఆర్, కేటీఆర్‌ల పాలనా వైఫల్యాలను ఎండగడుతుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సిరిసిల్ల సమస్యలను గాలికి వదిలేసి 'ట్విట్టర్ టిల్లన్న'లా తిరిగే కేటీఆర్‌కు ఆది శ్రీనివాస్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఓడినా గెలిచినా శ్రీనివాస్ నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉన్నారని, ఐదుసార్లు గెలిపించిన ప్రజలను కేటీఆర్ పట్టించుకోవడం మానేశారని విమర్శించారు. బీసీ బిడ్డ ఎమ్మెల్యేగా గెలిచి వేములవాడను అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో వేములవాడ ఆలయానికి ఏడాదికి రూ.100 కోట్ల చొప్పున కేటాయిస్తామన్న రూ.900



కోట్లు ఏమయ్యాయో కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త ఎల్‌నినో ప్రభావాన్ని కాంగ్రెస్ తెచ్చిన కరువుగా చిత్రీకరిస్తూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న 2029 ఎన్నికల్లో సిరిసిల్లలో కేటీఆర్ పతనం ఖాయమని హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు ఆకునూరి బాలరాజు, గోలి రమణ, నీలి రవీందర్, నేదురి లక్ష్మణ్, శ్రీరాముల వెంకటేశం, గోనె ఎల్లప్ప, రాగుల రాములు, నక్క నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల పురపాలక కౌన్సిల్ తీర్మానాలు 21

ఎజెండా అంశాలకు ఆమోదం

పారిశుద్ధం, మౌలిక వసతుల కల్పనకు నిధుల కేటాయింపు

నల్లాలకు వాల్వ్‌లు లేకపోతే రూ.2 వేల వరకు జరిమానా

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:సిరిసిల్ల పట్టణాభివృద్ధే ధ్యేయంగా పురపాలక సంఘం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. శనివారం స్థానిక పురపాలక సంఘ సమావేశ మందిరంలో ఛైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో మొత్తం 21 ఎజెండా అంశాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తూ నిధుల కేటాయింపులు చేపట్టారు.రూ.కోటికిపైగా నిధుల కేటాయింపుపట్టణంలో ఘన వ్యర్థాల సేకరణ, నిర్వహణను మరింత పటిష్ఠం చేసేందుకు నాలుగు రకాల చెత్తబుట్టల (డస్ట్‌బిన్లు) కొనుగోలుకు రూ.12.50 లక్షలు కేటాయించారు. అలాగే పారిశుద్ధ్య పనులు, తాగునీటి అవసరాల నిమిత్తం నూతనంగా ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్ల కొనుగోలుకు రూ.55 లక్షలు మంజూరు చేస్తూ కౌన్సిల్ తీర్మానించింది. పట్టణ పరిధిలోని 14 రకాల అభివృద్ధి పనుల కోసం రూ.29 లక్షలు, సర్దాపూర్‌లోని 9వ వార్డు



శ్మశానవాటిక ఆధునికీకరణ పనులకు మరో రూ.12 లక్షల వ్యయానికి ఆమోదముద్ర వేశారు.నీటి వృథాపై కొరడా రూ.2 వేల జరిమానారానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశాలు ఉన్నందున, పురపాలక యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. పట్టణంలోని ప్రతి ఇంటి నల్లా కనెక్షన్‌కు తప్పనిసరిగా ఖీఆన్/ఆఫ్‌ఖీ కంట్రోల్ వాల్వ్‌లు అమర్చుకోవాలని కౌన్సిల్ సూచించింది. నిబంధనలు పాటించకుండా నల్లా నీటిని రోడ్లపైకి వృథాగా వదిలే గృహ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. వాల్వ్‌లు ఏర్పాటు చేసుకోని వారికి రూ.2 వేల వరకు జరిమానా విధించేందుకు సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ సమావేశంలో పురపాలక వైస్ ఛైర్మన్, స్థానిక వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ సహా వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు.అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. స్వాతంత్రం అనంతరం దేశంలోని సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఆయన దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, ఆర్.ఐ లు సురేష్, రమేష్ సిఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, మధుకర్, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదు చేసిన 48 గంటల్లో ఫోన్ రికవరీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన సూర శ్రీనివాస్ వారం రోజుల క్రితం పొలం నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు.పలుచోట్ల వెతికినా ఫోన్ ఆచూకీ లభించకపోవడంతో రెండు రోజుల క్రితం ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు .స్పందించిన పోలీస్‌స్టేషన్ సిబ్బంది కేంద్ర పరికరాల గుర్తింపు పోర్టల్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఫోన్‌ను గుర్తించారు.ఫిర్యాదు అందిన 48 గంటల్లోనే పోగొట్టుకున్న ఫోన్‌ను స్వాధీనం చేసుకుని బాధితుడు సూర శ్రీనివాస్‌కు ఎస్ ఐ ఉపేంద్రచారి తిరిగి అప్పగించారు.త్వరితగతిన స్పందించి ఫోన్‌ను తిరిగి అందించిన పోలీసు సిబ్బందికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

కార్యకర్తకు అండగా కేటీఆర్



ముస్తాబాద్ ప్రభాత వార్త:

తుర్కపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జెల్లభూమయ్య ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున విషయాన్ని తీసుకున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యములో శనివారం జెల్ల బూమయ్యకు నగదు అందించారు.ఈ కార్యక్రమములో అవునూర్ గ్రామశాఖ అధ్యక్షులు పద్మరెడ్డి,దమ్మ రవీందర్ రెడ్డి,తుర్క పల్లె మాజీ సర్పంచ్ దుర్గ ప్రసాద్,అంకని రంజిత్,రొడ్డ దేవాదాస్,తదితరులు పాల్గొన్నారు.

బావిలోపడిన వ్యక్తి కోసం గాలింపు చర్యలు



ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం చికోడ్ గ్రామములో గుర్తు తెలియని వ్యక్తి బావిలో పడి గల్లంతు అయినట్టుగా సమాచారం తెలుసుకున్న ముస్తాబాద్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని వ్యక్తికోసం గజఈతగాళ్ళు శనివారం గాలింపు చర్యలు చేపట్టారు.సంఘటన స్థలములో ఎస్సై జ్యోతి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షి స్తూ పై అధికారులకు సమాచారం అందిస్తున్నారు.ఈ ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు పోలీసు విచారణలో వెలువడాల్సి ఉంది.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగెల రాజు ఆధ్వర్యంలో ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యత,సమగ్రత కోసం ప్రాణాలర్పించిన ధీరవనిత ఇందిరా గాంధీ అని,ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.బ్యాంకుల జాతీయీకరణ,గరీబీ హఠావో వంటి పథకాలతో పేదల సంక్షేమానికి ఇందిరా గాంధీ పాటుపడ్డారని, ఆమె ఆశయాలను కొనసాగిస్తామని,పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో పోలీసుల 'ఆపరేషన్ చబుత్రా'

బెల్ట్ షాపులు, డీజేలపై కేసులు

15 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



పట్టణంలో అక్రమ కార్యకలాపాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు 'ఆపరేషన్ చబుత్రా' నిర్వహించారు. ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాలతో డీఎస్పీ నాగేంద్రచారి నేతృత్వంలో పట్టణ పరిధిలోని అనుమానిత ప్రాంతాల్లో డాగ్‌స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు చేపట్టారు. పలువురికి గంజాయి గుర్తింపు కిట్లతో పరీక్షలు చేశారు.ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నారు. మూడు డీజే సౌండ్ సిస్టమ్‌లను సీజ్ చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 15 మందిపై, బహిరంగంగా మద్యం తాగిన మరో ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. నిరక్ష్యంగా నడుపుతున్న రెండు బోర్‌వెల్ లారీలు, ఓ కారును సీజ్ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

హమాలి డబ్బుల చెల్లింపుతో రైతుల్లో హర్షం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



:మండలంలోని రహీంఖాన్‌పేట ఎఫ్‌సీఐ గోదాములో ధాన్యం దిగుమతి చేసిన రైతులకు సంబంధించి చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న హమాలీ డబ్బులు మంజూరై,చెల్లింపులు జరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపి,హమాలీ బకాయిలు రైతులకు అందేలా సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్,సంబంధిత శాఖ జిల్లా మేనేజర్‌తో పాటు ఇతర అధికారులు ,ప్రజాప్రతినిధులకురైతులు ధన్యవాదాలు తెలియజేశారు.ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న హమాలీ డబ్బులు రైతులకు అందడం సంతోషకరమని పేర్కొన్నారు.రైతుల సమస్యలపై స్పందించి,తమకు న్యాయం జరిగేలా సహకరించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటామని రైతులు తెలిపారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘనంగా నివాళులర్పించిన భారత్ సురక్షా సమితి

రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.

.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని భారత్ సురక్ష సమితి జగిత్యాల జిల్లా శాఖచే రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో గల పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమితి నాయకులు ఏసిఎస్ రాజు అక్కినపల్లి కాశీనాథం సమరసత వేదిక కరీంనగర్ విభాగ్ సంయోజక్ చిట్ల గంగాధర్ లు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశనికి మొదటి ఉప ప్రధానిగా హోం మంత్రిగా బాధ్యతలు నిర్వహించాడని దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత భౌగోళికంగా భారతదేశం ముక్కలు కాకుండా ఒక్కటి చేసిన మహనీయుడని కీర్తించారు. మనకు స్వాతంత్రం వచ్చేనాటికి దేశంలో ఉన్న 565 కు పైగా స్వదేశీ సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేసి అఖండ భారత దేశానికి పునాదులు వేసిన మహనీయుడని ఉక్కుమనిషి ఇండియన్ బిస్మార్క్ గా ప్రసిద్ధి చెందాడని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉన్న మన తెలంగాణకు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కల్పించాడని, తెలంగాణలో ప్రజలు నిజాం పాలనలో బానిసల్లాగా బ్రతుకుతూ అనేక చిత్రహింసలకు గురయ్యారని స్త్రీల మానప్రాణాలకు రక్షణ లేని పరిస్థితులు ఉండేవని ఇలాంటి రాక్షస, అరాచక పరిపాల నుండి 19 48 సెప్టెంబర్ 17న మనకు విముక్తి కల్పించే స్వేచ్ఛ వాయువుల్ని పీల్చుకునే



స్వాతంత్రాన్ని ప్రసాదించిన గొప్ప వ్యక్తిని ఇలాంటి స్వాతంత్రోద్యమ మహనీయుల యొక్క జయంతి వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం మన బాధ్యతని అన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం స్టాచ్యూ ఆఫ్ యూనిటీ పేరుతో ప్రపంచంలోనే అతి ఎత్తైన ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని, ఇతని పుట్టినరోజును జాతీయ ఐక్యత దినంగా జరుపుకుంటారని దేశం కోసం త్యాగాలు చేసిన ఇలాంటి నాయకుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సింగం గంగాధర్ 22వ వార్డు కౌన్సిలర్ ఆరవ లక్షి మ్మ కొత్తకొండ బాలన్న గాదాసు భూమన్న నరేందుల శ్రీనివాస్ ఎడమల వెంకట్ రెడ్డి చిలుక రాజన్న వంగల భాస్కర్ ఇల్లెందుల పురుషోత్తం గంద్ర ప్రవీణ్ రావు కొక్కిరాల గోపాలరావు ఆడెపు జానయ్య సిరిపురం గంగారం నాయిని సంజీవరావు బండి సత్యం దొనకంటి జనార్దన్ రెడ్డి పెండెం గంగాధర్ లు పాల్గొన్నారు.

రైతన్నలకు భరోసాగా బీర్ పూర్ వ్యవసాయ శాఖ అధికారులు.

.ఖేత్ బచావో అభియాన్, ప్రత్యామ్నాయ సాగుపై రైతన్నలకు దిశానిర్దేశం

వ్యవసాయ శాఖ అధికారి తిరుపతి ఆధ్వర్యంలో కృషి.

.బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తాళ్ళ ధర్మారం గ్రామ పంచాయతీలో మండల వ్యవసాయ శాఖ అధికారి తిరుపతి ఆధ్వర్యంలో రైతన్నల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అండగా నిలుస్తూ నేల తల్లిని రక్షి ంచుకునే మార్గాలు, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ సాగు విధానాలపై అమూల్యమైన సూచనలు అందించారు.వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ, పొలాలను రసాయనిక ముప్పు నుండి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వేయాలని, యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. నేలలో సహజ పోషకాలు పెరిగేందుకు సేంద్రియ ఎరువులు, పీఎస్బీ, రైజోబియం, ట్రైకోడెర్మా వంటి జీవ ఎరువుల వాడకాన్ని పెంచాలన్నారు. ఎప్పుడూ ఒకే పంట కాకుండా పంట మార్పిడి, అంతర పంటలు సాగు చేయాలని, వరి కొయ్యలను కాల్చకుండా భూమిలో కుళ్ళింపజేసే పద్ధతులు పాటించాలని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భ జలాలు అడుగంటినందున, రైతులు పూర్తిగా వరి నాట్లు వేసి నష్టపోవద్దని హెచ్చరించారు. బావుల్లో లభించే నీటిని బట్టి మాత్రమే పరిమితంగా వరి



సాగు చేయాలని, వీలైనంత వరకు ఆరుతడి పంటలైన పెసర్లు, మినుములు, సజ్జలు, జొన్నలు, చిరుధాన్యాలు, కూరగాయలు, వేరుశనగ, నువ్వులు, కుసుమ వంటి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రోత్సాహం ఉన్న ఆయిల్ పామ్ సాగుపై కూడా దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి భీమేష్ మాట్లాడుతూ, భూగర్భ జలాల పెంపునకు రైతులు ఇంకుడు గుంతలు, రీచార్జ్ పిట్లు ఏర్పాటు చేసుకోవాలని, క్షేత్రస్థాయి సహాయకుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే పశుగ్రాస సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి భీమేష్, మండల పంచాయతీ అధికారి మధుసూదన్, వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్, పంచాయతీ కార్యదర్శి, తాళ్ళ ధర్మారం గ్రామ పాలకవర్గ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగి రెడ్డి, చల్ల లక్ష్ మణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

స్పర్శ్ విధానంలో మార్పులు తీసుకురావాలి..

నిబంధనలతో ప్రధానోపాధ్యాయులకు తప్పని తిప్పలు .

. మార్పులు చేయాలి లేదా పాత విధానమే కొనసాగించాలి..

పీఆర్టీయూ టీఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందరావు

కొడిమ్యాల, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను సులభతరం చేయాల్సిన స్పర్శ్ విధానం ప్రధానోపాధ్యాయులకు కొత్త సమస్యలు తెచ్చిపెడుతోందని పీఆర్టీయూ టీఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ఆనందరావు అన్నారు. శనివారం కొడిమ్యాల మండలంలోని పూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందుతున్న స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం) ఉమాదేవి సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ పాఠశాలలకు కేటాయించే కాంపోజిట్ స్కూల్ గ్రాంట్ల వినియోగం నుంచి చిన్నచిన్న మరమ్మతుల బిల్లుల సమర్పణ వరకు అనేక నిబంధనలు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిమితంగా నిధులు కేటాయిస్తూ వాటి వినియోగానికి కొటేషన్లు, వెండర్ వివరాలు, డీడీఓ అనుమతులు తప్పనిసరి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్టేషనరీ కొనుగోలు, ఆటో ఛార్జీలు, కుళాయిల మరమ్మతులు వంటి నిత్యావసర ఖర్చులకు సైతం అనేక అనుమతులు తీసుకోవాల్సి రావడం ప్రధానోపాధ్యాయులపై అదనపు పనిభారాన్ని మోపుతోందన్నారు. అన్ని అనుమతులు పూర్తయినప్పటికీ వెండర్ ఖాతాలో నగదు జమ కావడానికి సుమారు 15 రోజుల సమయం పడుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వ్యాపారులు పాఠశాలలకు ఉద్దెరపై సరుకులు అందించేందుకు ఎలా ముందుకొస్తారని ప్రశ్నించారు. ప్రధానోపాధ్యాయులు, సిబ్బందికి నేరుగా నగదు తీసుకునే అవకాశం లేకపోవడంతో ముందస్తు ఖర్చులు ఎవరు భరించాలనే సమస్య



ఎదురవుతోందన్నారు. పాఠశాలలకు నిధులు కేటాయించినప్పటికీ అవసరమైన సమయంలో వాటిని వినియోగించుకోలేకపోతున్నారని తెలిపారు. స్పర్శ్ విధానంలో అవసరమైన మార్పులు తీసుకురావాలని, లేదంటే గతంలో అమలులో ఉన్న విధానాన్నే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న ఉమాదేవి విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడుతూ ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరాజు, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి మంజుల, జిల్లా కార్యదర్శి విజయ, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, అంజయ్య, ప్రభుదాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



మైనారిటీ గురుకులంలో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన సదస్సు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా మైనారిటీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సరిత మట్ట ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.బాలలపై జరిగే లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన పోక్సో చట్టంలోని నిబంధనలు, బాలల హక్కులు,లైంగిక వేధింపుల స్వరూపాలు వాటి నివారణ చర్యల గురించి విద్యార్థినులకు స్పష్టంగా వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,విద్యార్థినులు తమ వ్యక్తిగత భద్రత పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా లేదా వేధింపులకు గురిచేసినా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.బాలికలకు సమాజంలో సురక్షి తమైన వాతావరణాన్ని కల్పించడం అందరి సామాజిక బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె.చంద్ర మోహన్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ అనురాధతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.ఈ సదస్సు ద్వారా బాలికలకు చట్టపరమైన హక్కులు,వ్యక్తిగత భద్రతపై పరిపూర్ణ అవగాహన కల్పించారు.

జిల్లా జట్టు విజయంలో కీలకపాత్ర..

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కొడిమ్యాల జూనియర్ కళాశాల విద్యార్థి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల విద్యార్థి దయ్యాల సురేష్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అక్టోబర్ 30న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లో నిర్వహించిన బాలుర అండర్17 జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల్లో జగిత్యాల జిల్లా జట్టు విజయం సాధించింది. ఈ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సురేష్ తన ఆటతీరుతో ఆకట్టుకుని జట్టు విజయానికి కృషి చేశాడు. అతడి ప్రతిభ ఆధారంగా నవంబర్ నెలలో భద్రాద్రి కొత్తగూడెంలో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా సురేష్‌ను ప్రిన్సిపాల్ గోపాల్, కళాశాల క్రీడల ఇన్‌ఛార్జి బి. భాస్కర్, అధ్యాపకులు అభినందించి సన్మానించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

కరీంనగర్‌లో ఘనంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు

.ఆపరేషన్ పోలోతో తెలంగాణకు నిజాం పాలన నుంచి విముక్తి కల్పించిన మహనీయుడు సర్దార్ పటేల్.

మేయర్ కొలగాని.శ్రీనివాస్.

కరీంనగర్,ప్రభాతవార్త



:భారతరత్న, స్వతంత్ర భారతదేశ తొలి హోంశాఖ మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు కరీంనగర్ నగరంలో ఘనంగా నిర్వహించారు. శనివారం చైతన్యపురిలోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... భారతదేశ స్వాతంత్రం అనంతరం 560కి పైగా స్వదేశీ సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి అఖండ భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహోన్నత నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసేందుకు ఆయన చేపట్టిన ఖిఆపరేషన్ పోలోఖి ద్వారా తెలంగాణ ప్రాంతానికి నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిందని పేర్కొన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన కృషి, ధైర్యసాహసాలు, దూరదృష్టి భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గుజరాత్‌లోని నర్మదా నది తీరాన 182 మీటర్ల ఎత్తుతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహమైన ఖిస్టాట్యూ ఆఫ్ యూనిటీఖిని నిర్మించడం ఆయనకు దేశం అందించిన ఘనమైన నివాళి అని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా ఆయన పేరుతో విద్యాసంస్థలు, వైద్య సంస్థలు, సేవా సంస్థలు ఏర్పాటు కావడం ఆయన ఆశయాలకు, దేశానికి చేసిన సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్షేడ్‌లో మేయర్ కొలగాని శ్రీనివాస్ పర్యటన

రూ.4 లక్షల నిధులతో బోర్‌వెల్ పనులకు భూమిపూజ

ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి - మేయర్ కొలగాని శ్రీనివాస్

ప్రభాత వాక్తరీంనగర్ రూరల్



కరీంనగర్ నగర ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. గ్లోబల్ వార్మింగ్, ఎల్‌నినో ప్రభావాల దృష్ట్యా ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి, తాగునీటి సరఫరాలో భాగంగా శనివారం 4వ డివిజన్ పరిధిలోని దుర్షేడ్‌లో మేయర్ పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ భూపతి రవీందర్‌తో కలిసి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4 లక్షలతో దుర్షేడ్ నేతకాని సంఘం, క్వార్టర్స్‌లోని ఎస్సీ కాలనీలో రెండు చోట్ల నూతన బోర్‌వెల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగర ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడం నగరపాలక సంస్థ ప్రధాన బాధ్యత అని అన్నారు. ఇందులో భాగంగా నూతనంగా విలీనమైన గ్రామాల డివిజన్లలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా బోర్‌వెల్ నిర్మాణంతో పాటు మంచినీటి సరఫరా పైపులైన్ పనులు చేపట్టి తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు పాలకవర్గం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికే అమృత్ 2.0 పథకం ద్వారా విలీన గ్రామాల డివిజన్లలో మంచినీటి పైపులైన్లు, ఓవర్‌హెడ్ రిజర్వాయర్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే పనులు పూర్తి చేసి విలీన గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.అదేవిధంగా నూతనంగా విలీనమైన గ్రామాల ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు బోర్‌వెల్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నిరంతరం అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ భూపతి రవీందర్, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

హత్యా యత్నం కేసులో శిక్షపడేలా కృషి.. సీడీఓ రాజేందర్‌కు సిపి గౌస్ ఆలం ప్రశంసలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త



:ఒక హత్యా యత్నం కేసులో నిందితునికి మూడు సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు జరిమానా పడేలా పక్కా సాక్ష్యాధారాలు న్యాయస్థానానికి సమర్పించి, శిక్ష ఖరారయ్యేలా విశేష కృషి చేసిన కరీంనగర్ రూరల్ సీడీఓ రాజేందర్‌ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం శనివారం ప్రత్యేకంగా అభినందించారు.ఈ మేరకు కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ గౌస్ ఆలం చేతుల మీదుగా సీడీఓ రాజేందర్‌కు "బెస్ట్ సీడీఓ !! సిఎమ్ఎస్" ప్రశంసాపత్రాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడూ, న్యాయస్థానాల్లో నేరస్తులకు తగిన శిక్ష పడేలా కోర్టు విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో సీడీఓలు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కేసు దర్యాప్తు నుండి కోర్టు ప్రక్రియ వరకు పక్కాగా సాక్ష్యాలను ప్రవేశపెట్టి బాధితులకు న్యాయం చేకూర్చిన రాజేందర్ పనితీరును అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగతా అధికారులు కూడా బాధ్యతాయుతంగా పనిచేసి నేరడిమాండ్ తగ్గించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్ క్రీడా పోటీల్లో తేజస్ విద్యార్థుల ప్రతిభ

కొత్తపల్లి ,ప్రభాతవార్త



కరీంనగర్ జిల్లా పరిధిలో నిర్వహించిన ఎస్జీఎఫ్ అండర్19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీల్లో తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు.ప్రాంతీయ క్రీడా పాఠశాల, ఎల్.ఎం.డి., కరీంనగర్ వేదికగా నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో తేజస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు.సిహెచ్. భీమేష్ జావెలిన్ త్రోలో ప్రథమ స్థానం హైజంప్‌లో ద్వితీయ స్థానం జె. సాయి కృష్ణిస్కర్స్ త్రోలో ద్వితీయ స్థానంబి. నాగరాజు షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం సాధించారువిద్యార్థుల అద్భుత విజయంపై తేజస్ జూనియర్ కళాశాల చైర్మన్ సిహెచ్. సతీష్ రావు , డైరెక్టర్ మోనికా రావు , కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ రెడ్డి పీఈటీలు విజేతలను అభినందించి తేజస్ విద్యార్థులు క్రీడల్లో మరింత కృషి చేసి జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో రాణించి తేజస్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షి ంచారు .విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి , క్రమశిక్షణ, పట్టుదల నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు తేజస్ జూనియర్ కళాశాల నిరంతరం ప్రోత్సాహం అందిస్తోందని అన్నారు

భారత పార్లమెంట్‌లో ప్రసంగించిన ఎస్ ఆర్ ఆర్ కళాశాల విద్యార్థిని

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:భారతదేశ ఉక్కుమనిషి, జాతీయ సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా భారత పార్లమెంట్‌లో నిర్వహించిన ప్రత్యేక వికసిత్ భారత్ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఏ), కరీంనగర్ విద్యార్థినిఎం.శ్రీనిత్య ప్రసంగించే అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించే అవకాశం పొందిన ఏకైక వ్యక్తిగా శ్రీనిత్య నిలవడం విశేషం. భారత పార్లమెంట్ వంటి అత్యున్నత ప్రజాస్వామ్య వేదికపై తెలంగాణ రాష్ట్రానికి, తన విద్యాసంస్థకు ప్రాతినిధ్యం వహించడం కళాశాలకు ఎంతో గర్వకారణం.ఈ అరుదైన విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ,తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

కరీంనగర్ వార్త

దేశ సమైక్యతకు కృషి చేద్దాం

.కరీంనగర్,కలెక్టర్ చిత్రా మిశ్రా.



కరీంనగర్, ప్రభాతవార్త

:రాజనీతిజ్ఞుడు, ఉక్కు మనిషి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సమైక్యత, సమగ్రతను పెంచేందుకు అందరం కృషి చేద్దామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్.. అధికారులు, సిబ్బంది చేత రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం భద్రతను కాపాడేందుకు అంకితమవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పటేల్ ముందు చూపు, కార్య దక్షతతో సంస్థానాలను దేశంలో విలీనం చేశారన్నారు. కుల మతాలు, ప్రాంతాలకు అతీతంగా అలాంటి మహనీయులు చూపిన బాటలో నడుస్తూ దేశ అభివృద్ధిలో అందరం పాలు పంచుకుందామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారమిత విద్యార్థినికి చిత్రలేఖన పోటీల్లో ప్రథమ బహుమతి

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త



:కరీంనగర్‌లోని ఫిలింభవన్‌లో ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతరం గీతం సార్ధ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన చిత్రలేఖన పోటీల్లో స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని హజికా అబిద్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వందేమాతరం గీత స్ఫూర్తితో నిర్వహించిన ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించడం పట్ల పారమిత విద్యాసంస్థల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా విజేత హజికా అబిద్‌ను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, కె. హనుమంతరావు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, దేశభక్తిని పెంపొందించే ఇటువంటి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ఎంతో అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గోపికృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, గైడ్ టీచర్ ప్రదీప్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు.

అల్ఫోర్స్‌లో వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త



:స్థానిక అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జన్మదిన వేడుకలు (జాతీయ ఐక్యతా దినోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉక్కుమనిషిగా పేరుగాంచిన పటేల్ దేశ ఐక్యతకు చేసిన సేవలు అజరామరమని, స్వాతంత్ర ఉద్యమంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మికుంటలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

భారత తొలి మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు శనివారం జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ మాట్లాడుతూ ఇందిరా ప్రియదర్శిని గాంధీభారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానమంత్రిగా ఆమె 1966 నుండి 77 వరకు వరుసగా మూడు పర్యాయాలు 1980లో నాలుగవ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసిందనీ తెలిపారు.ఆమె భారత తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె జవహర్ లాల్ నెహ్రూ కి మొదటిసారి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి కి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేసిందనీ1964 సంవత్సరంలో తండ్రి మరణం తర్వాత రాజ్యసభకు ఎన్నికై లాల్



బహుదూర్ శాస్త్రి మంత్రి మండలిలో రాజ్యసభకు ఎన్నికై లాల్ బహుదూర్ శాస్త్రి మంత్రి మండలిలో ప్రసార శాఖ మంత్రిగా పనిచేసిందని ఆమె సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ,టి పి సి సి ఎగ్జిక్యూటివ్ నెంబర్ సాయిని రవి,కాంగ్రెస్ కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ పొనగంటి విష్ణు కుతాడి తిరుపతి చందరాజు గడ్డం దీక్షి త్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ దిడ్డి రామ్మోహన్, యస్సి సెల్ మండల అధ్యక్షులు దొగ్గల భాస్కర్ పిట్టల రమేష్ పొనగంటి మధు పంజాల అజయ్ యండి సలీం పాత ప్రసాద్ పాతకాల ప్రవీణ్ గుజ్జం ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.

..వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

..డాక్టర్ కార్తీక్ రెడ్డి,డాక్టర్ విజేత రెడ్డి..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో జమ్మికుంట పట్టణంలోని మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం మడిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జమ్మికుంట మైత్రి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ కార్తీక్ రెడ్డి డాక్టర్ విజేత రెడ్డి సహకారంతో ఈ శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వి కార్తీక్ రెడ్డి, ప్రముఖ ఛాతి వైద్య నిపుణురాలు ఎస్ విజేత రెడ్డి లు మాట్లాడుతూ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఇళ్ల పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమనే భావనతో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.ఆధునిక జీవనశైలి కారణంగా మానసిక ఒత్తిడి పెరిగి గుండెపోటు, మెదడు పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) వంటి ప్రాణాంతక వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. సమతుల్య



ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ నడక, వ్యాయామం చేయడం, తగినంత మంచినీరు తాగడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. మహిళలు ఆరోగ్య విషయాల్లో మరింత అవగాహనతో ఉండాలని పిలుపునిచ్చారు.90 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసుల (మ్యాకమల్ల)తిరుమలవెంకటేష్,వార్డు సభ్యులు చెన్నవేన చంద్రమోళి, అంజనేయులు, పంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డి, రామిడి సూర్య తేజ రెడ్డి, మర్రి శ్రీనివాస్, పంజాల ప్రవీణ్ గౌడ్, డాక్టర్ జి రాజేశ్వర్ రావు,ఆస్పత్రి సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్లకు బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 పై అవగాహన సదస్సు.

..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞన కేంద్రంలో శనివారం వావిలాల సెక్టర్ మీటింగ్ లో సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్(ఎస్ ఆర్ డి) ఆధ్వర్యంలో జమ్మికుంట సెక్టార్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జమ్మికుంట రూరల్ లో ఉన్న అంగన్వాడి టీచర్లకు బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట,వావిలాల ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమాదేవి, పద్మ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయటం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు.అలాగే సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ కరీంనగర్ కమ్యూనిటీ సోషల్ ఆర్గనైజర్ గాజంగి వీరాస్వామి మాట్లాడుతూ బాల్య వివాహమంటే 18 సంవత్సరాలు నిండకుండా ఉన్న అమ్మాయి 21 సంవత్సరాలు నిండకుండా ఉండే అబ్బాయి పెళ్లి చేసుకోవడం నేరం అని దీనికి లక్ష రూపాయల జరిమానా రెండు



సంవత్సరాల జైలు శిక్ష విధించబడుననీ తెలిపారు. దీనిలో పాల్గొన్న వారికి జరిపించిన వారికి మద్దతిచ్చిన వారందరూ శిక్షార్హులనీ బాల్య వివాహం వల్ల బాల బాలికలకు అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, పద్మ మరియు ఎస్ ఆర్ డి ఆర్గనైజేషన్ కమ్యూనికేషన్ ఆర్గనైజర్ గాజంగి. వీరాస్వామి అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల నిరక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు

హుజురాబాద్, జమ్మికుంట ఏరియా ఆసుపత్రిలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

రికార్డుల నిర్వహణలో లోపాలపై అధికారులకు మందలింపు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత కలిగిన అధికారులు, సిబ్బంది విధుల్లో నిరక్ష్య్లు వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హెచ్చరించారు. శనివారం ఆమె హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియదిరిగి క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షి ంచారు. వివిధ విభాగాల్లోని రిజిస్టర్లను తనిఖీ చేయడంతో పాటు, నేరుగా రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. వార్డుల పరిశీలన... రికార్డుల్లో తేడాలపై అసహనం....ఓపీడీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఫిమేల్ సర్జికల్ క్లినిక్, ఎమర్జెన్సీ వార్డు, డయాలసిస్ కేంద్రం, లేబర్ రూమ్ తదితర విభాగాలను అదనపు కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది హాజరు, రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మందుల నిల్వ గది (ఫార్మసీ) తనిఖీలో రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మందులు సరఫరా కాకముందే రిజిస్టర్లలో ఎలా నమోదు చేస్తారని అధికారులను నిలదీశారు. అనస్థీషియా ఇంజక్షన్ల వినియోగం లెక్కల్లోనూ వ్యత్యాసాలు ఉండటాన్ని గుర్తించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వాస్తవానికి



మందులు పంపిణీ జరిగిన తర్వాతే పక్కాగా రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి...అనంతరం ఆర్ఎంవో ఛాంబర్‌లో డిసిహెచ్ఎస్, సూపరింటెండెంట్ తదితర వైద్యాధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై పేద ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, ప్రతీ రోగికి నాణ్యమైన వైద్యం అందేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ కలెక్టర్ హరిప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, ఆర్డీఓ నాయక్ వాడి జలకుమారి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్, తహశీల్దార్ జక్కని నరేందర్, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, ప్రిన్సిపాల్ డాక్టర్ హఖీయోద్దీన్ ఖాన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్, కౌన్సిలర్ కోయల్కార్ భారతి, సిపిఐ రాష్ట్ర నాయకుడు మర్రి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



పుస్తక పఠనంతో ఆలోచన శక్తి

ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



పుస్తకాలు పఠనం వల్ల విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరుగుతుందని కిట్స్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. శంకర్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్నిట్యూట్ ఇన్నోవేషన్ సెంటర్ ఐఐసి ఆధ్వర్యంలో ఫీల్డ్ విజిట్ ఐడియా క్రియేషన్ కార్యక్రమం జరిగింది. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల అల్గునూర్ కు చెందిన విద్యార్థినీలు కళాశాలలో ఏర్పాటు చేసిన ఐడియా ల్యాబ్ ను సందర్శించారు. ఐడియా ల్యాబ్ లో ఐడియా ల్యాబ్ ఇంచార్జీ డాక్టర్ ఎన్. రఘు విద్యార్థులకు పలు ప్రయోగాలను ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాల స్థాయిలో విద్యార్థులు చదువుకున్న భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రము వంటి విషయాల లను అధ్యయనం చేయడం వలన కొత్త కొత్త ఆలోచనలు వస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వము వారి సూచనల మేరకు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఐడియా ల్యాబ్ ద్వారా శిక్షణ ఇస్తుందన్నారు. పాఠశాల విద్యార్థులు తమ ఆలోచనలకు కార్యరూపం తెచ్చేందుకు ఐడియా ల్యాబ్ ఉపయోగపడుతుందన్నారు. ఇటువంటి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నిట్యూస్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఐఐసి సమన్వయకర్త డాక్టర్ ఎస్. రాజేంద్రప్రసాద్, కళాశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ జి. మల్లయ్య, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కే. రవీంద్రబాబు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్నిట్యూషన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అల్గునూర్ ఉపాధ్యాయులు నిరంజని, రమ, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండవ రోజు మోడల్ స్కూల్ టీచర్ల నిరసన..



ఇల్లందకుంట, ప్రభాతవార్త:

ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలంటూ టేకుర్తి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శాస్త్రవేత్తంగా ఉన్న 194 మోడల్ స్కూల్ లను విద్యాశాఖలో విలీనం చేస్తూ తమకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ఇంటర్ వరకు బోధిస్తున్న పీజీటీలకు జేఎల్ వర్తింపజేయాలని 317 జీవోను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ చేపట్టిన వరుస కార్యాచరణలో భాగంగా రెండో రోజు కూడా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు

మున్సిపల్ లో ఘనంగా పటేల్ జయంతి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త

: ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు శనివారం హుజురాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి చైర్ పర్సన్ రొంటాల సుహాసిని పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాలకవర్గం అధికారులతో కలిసి జాతీయ సమైక్యత దినోత్సవ (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, సీనియర్ సహాయకులు జె. వాణీ, జూనియర్ అకౌంటెంట్ సి.హెచ్. గోపాల్ రెడ్డి, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పాలు వినయ్, సానిటరీ జవాన్ ప్రతాప రాజు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

పటేల్ ఆశయాలను భావితరాలు కొనసాగించాలి

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు.. కలెక్టరేట్‌లో జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: భారతదేశ ఐక్యతను, సమగ్రతను పెంపొందించేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సూచించారు. జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. భారతీయులందరిలో జాతీయ భావనను బలపరిచి, దేశ సమైక్యతకు కృషి చేసిన గొప్ప నాయకుడు పటేల్ అని పేర్కొన్నారు. ఆయన దృఢ సంకల్పాన్ని ఆదర్శంగా తీసుకుని భావితరాలు దేశ ఐక్యతను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ఐకమత్యం, భద్రతను పరిరక్షించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని



అన్నారు. అనంతరం దేశ ఐక్యతను కాపాడేందుకు కట్టుబడి ఉంటామని, అంతర్గత భద్రతను బలోపేతం చేయడంలో స్వీయ సహకారం అందిస్తామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయం

బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: దేశాన్ని ఐక్యంగా నిలిపేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె సదానందం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశవ్యాప్తంగా 562 సంస్థానాలుగా విడిపోయిన ప్రాంతాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అఖండ భారత నిర్మాణానికి పటేల్ పునాదులు వేశారని కొనియాడారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు ఆపరేషన్ పోలో నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. గుజరాత్‌లో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన పటేల్, లండన్‌లో బారిస్టర్ విద్యను అభ్యసించి, మహాత్మా గాంధీ పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని వివరించారు. బార్డోలి సత్యాగ్రహంలో రైతుల హక్కుల కోసం పోరాడి ప్రజల నుంచి ఖిసర్దార్ఖి బిరుదును పొందారని తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా గుజరాత్‌లో



నర్మదా నది ఒడ్డున 182 మీటర్ల ఎత్తుతో నిర్మించిన స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహంగా నిలిచిందని, అది జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శిలావేరు ఓదెలు, భూషణవేణి శ్రీనివాస్ గౌడ్, మోటమ్ నర్సింగం, మోర మనోహర్, రెవెల్లి సందీప్, కోర్మి శెట్టి రమేష్, ఉనుకొండ తిరుపతి, పల్లె ఓదెలు, కందునూరి ప్రమోద్, మోలుగూరి రాజావీరు, ముస్త్యాల సంతోష్, సుద్దాల సతీష్, కొప్పుల శ్రీనివాస్, బండ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ కట్టడికి ప్రజా ఉద్యమం.. యువత భవిష్యత్తును కాపాడుకోవడమే లక్ష్యం

గోదావరిఖని, ప్రభాతవార్త: యువతను మత్తు పదార్థాల బారినుంచి కాపాడేందుకు సమాజంలోని అన్ని వర్గాలు కలిసికట్టుగా ముందుకు రావాలని జమాఅతె ఇస్లామీ హింద్ గోదావరిఖని యూనిట్ అధ్యక్షుడు సయ్యద్ జావిద్ అక్మల్ హుస్సేని, ఉపాధ్యక్షుడు ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి నియంత్రణకు ప్రభుత్వ చర్యలతోపాటు సామాజిక బాధ్యత కూడా అవసరమని పేర్కొన్నారు.జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో అక్టోబరు 31 నుంచి నవంబరు 11 వరకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం గోదావరిఖని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం న్యాయవాదులు, వైద్యులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, మేధావులతో సమావేశమై మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.డ్రగ్స్ అక్రమ విక్రయాలు, రవాణాను అరికట్టేందుకు పోలీసు, ప్రభుత్వ శాఖలు కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు యువతను విద్య, క్రీడలు,



ఉపాధి వైపు ప్రోత్సహించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికపై శ్రద్ధ చూపాలని, మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో షరయీ పంచాయత్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫా, ఎంపీజే అధ్యక్షుడు మసూద్ అహ్మద్ ఖాన్, ఐవైఎం అధ్యక్షుడు ఉజేర్ మజహరుద్దీన్, ఎస్ఐఓ అధ్యక్షుడు ఫాజిల్ అహ్మద్ ఖాన్, అఫ్రోజ్, మెరాజ్, మజారుద్దీన్, జమాఅత్ సభ్యులు, మహిళా విభాగం, జీఐఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మారావుకు ఘన స్వాగతం..

శాలువా, జ్ఞాపికతో ఘన సన్మానం!

పెద్దాపూర్,ప్రభాతవార్త; జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని హైదరాబాద్ ఎమ్మెల్యే పద్మారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పద్మారావుకు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకెండ్ల లక్ష్మీనర్సయ్య ఎమ్మెల్యే పద్మారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆత్మీయంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్, ఉపసర్పంచ్ జెకె యాదవ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పూరెల్ల గంగయ్య,గుండు చంద్రమోళి,దాడి నాగరాజు,కంకణాల వెంకటేష్, మాజీ మండల అధ్యక్షులు కొండపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదిలో పార్లమెంట్ సందడి... విద్యార్థుల మాక్ పార్లమెంట్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని పొత్కపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయులు పి. భద్రయ్య ఆధ్వర్యంలో శనివారం మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధానమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు, ఎంపీల పాత్రలు పోషించి పార్లమెంట్ సమావేశాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. సభా వ్యవహారాలు, ప్రశ్నోత్తరాల సమయం, ప్రజా సమస్యలపై చర్చలను నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రజాస్వా మ్య విలువలు, రాజ్యాంగం, ప్రజాప్రతినిధుల బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, ఎన్. శ్రీనివాస్, జి. రవి, ఇ. శ్రీనివాస్, జానీ, పద్మావతీ దేవి, సంజీవ్, ప్రతిభ, రమ్య తదితరులు పాల్గొన్నారు. . .

పెద్దపల్లి వార్త

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కాంపల్లి రఘు

ఎన్టీపీసీ,ప్రభాతవార్త: రామగుండం: భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కాంపల్లి రఘు నియమి తులయ్యారు. ఈ సందర్భంగా తనకు కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అలాగే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు



కాసిపేట శివాజీతో పాటు తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, పెద్దలందరికీ పత్రికా ముఖంగా ధన్యవాదాలు తెలియజేశారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని రఘు పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఎస్సీ మోర్చాను బలోపేతం చేయడంతో పాటు ప్రజాసేవకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.



అక్రమ కేసులతో ఉద్యమాలను ఆపలేరు

అవినీతి ఆరోపణలపై సమాధానం చెప్పాలి అరెస్టు తీరుపై సీపీఐ నేతల అభ్యంతరం.. కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్

గోదావరిఖని, ప్రభాత వార్త: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులపై ప్రశ్నిస్తే పోలీసులతో ఉద్యమాలను అణచివేయాలని చూస్తున్నారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోశిక మోహన్ ఆరోపించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం నిరసన సందర్భంగా పార్టీ నాయకులను అరెస్టు చేసిన తీరును ఖండిస్తూ శనివారం ప్రకటన విడుదల చేశారు. గోదావరిఖని వన్‌టౌన్ సీఐ విచక్షణ కోల్పోయి దుస్తులు చిరిగేలా మెడలు పట్టుకుని అరెస్టు చేశారని ఆరోపించారు. కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా కాకుండా నిబంధనల ప్రకారం పనిచేయాలని, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు శనిగరపు చంద్రశేఖర్, రేణుకుంట్ల ప్రీతం, అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు తరగతులు..

గోదావరిఖని,ప్రభాత వార్త : డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు నవంబరు 1 నుంచి ఆదివారం తరగతులు నిర్వహించనున్నారు. గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో ఈ తరగతులు జరగనున్నాయి. ప్రథమ, తృతీయ, పంచమ సెమిస్టర్ విద్యార్థులకు



ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పాఠాలు చెబుతారు. ఈ మేరకు అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ సుబ్బారావు అక్టోబరు 29న విద్యా ర్థులకు సమాచారం ఇచ్చారు.ఓపెన్ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు నిర్ణయిం చిన రోజుల్లో అధ్యయన కేంద్రానికి వచ్చి తరగతులకు హాజరుకావాలని సూచించారు. పాఠ్యాంశాలపై అవగాహన పెంచుకోవడంతోపాటు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఈ తరగతులు ఉపయోగపడతాయని తెలిపారు. సంబంధిత సెమిస్టర్ల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కుడి చెరువు సుందరీకరణ

మున్సిపల్ భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి పనులకై 200 కోట్లతోప్రభుత్వానికి ప్రతిపాదించేందుకు ఏక గ్రీవ ఆమోదం

మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మున్సిపాలిటీలో కుడి చెరువు సుందరీకరణ, భూగర్భ మొరుగునీటి కాలువల నిర్మాణం చేయుటకై 200 కోట్లతో ప్రతిపాదనలు చేస్తూ ప్రభుత్వానికి నివేదించేందుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు శనివారం చొప్పదండి మున్సిపల్ పాలకవర్గ సమావేశం చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ అధ్యక్షతన కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో 25 అంశాలతో కూడిన ఎజెండా అంశాలను పొంద పరిచారు. పట్టణంలో ఏర్పాటు చేసే ప్లెక్సీలు, బ్యానర్లకు ఐదు రోజుల గడువుతో కూడిన సీజను నిర్ణయించారు. ఐదు రోజుల గడువును మీరిన ప్లెక్సీలు, బ్యానర్లకు అవకాశం లేదని తీర్మానించారు. ఎల్ నినో ప్రభావం తీవ్రతను దృష్టిలో పెట్టుకొని భూగర్భ జలాల తోడకాన్ని తగ్గించాలని, పొదుపుగా నీటిని వాడుకోవాలని నిర్ణయించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులను



సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, కొత్త సుమలత గంగారెడ్డి, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్, కోఆప్షన్ సభ్యులు మహేశుని సంధ్య మల్లేశం, దూస అనసూయ కైలాసపతి, ఎండి నశ్రీన్ సుల్తానా చాంద్ పాషా, ఎండి సమీనా సుల్తానా కాజా అలీ, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ డి నరేష్, మేనేజర్ మాలతి, సీనియర్ అకౌంటెంట్ నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, జూనియర్ సహాయకులు శ్రీధర్ రెడ్డి, ఎ అంజయ్య, లలిత, ఇన్చార్జి ఆర్ ఐ రవీందర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివానితోపాటు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

మల్యాల మెడికల్ ఆఫీసర్ సిరికొండ శ్రీజ

మల్యాల, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి ఆరోగ్యకరమైన మనసు కలిగి మానసిక ఆందోళనలకు గురి కావద్దని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిరికొండ శ్రీజ అన్నారు, శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, బాగోద్వేగాల సమతుల్యతపై అవగాహన కల్పించారు, మానసిక అనారోగ్య సమస్యలకు చికిత్స అందుబాటులో ఉందని సహాయం కోరడం బలహీనత కాదని అది ధైర్యానికి నిదర్శనం అన్నారు, ప్రతి విద్యార్థికి మానసికంగా ప్రశాంతమైన ఆరోగ్యకరమైన ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని కల్పించాలని ఇందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు, విద్యార్థు లు చదువులో ఒత్తిడి పరీక్షల భయం ఆందోళన నిరాశ తోటి విద్యార్థులు వేధింపులు స్నేహితుల ఒత్తిడి మొబైల్ ఫోన్ అధిక



వినియోగమతి సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీటన్నిటికీ మానసిక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం అవసరమైన కౌన్సిలింగ్ అందించడం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు, కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజమ్మ, సుజాత, అహల్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు,

భారత కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగురవేసిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ

సింగిల్ విండో చైర్మన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగురవేసిన అపర పరాక్రమశాలి,దేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ 42 వ వర్ధంతి సందర్భంగా శనివారం చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ కేవలం ఒక నాయకురాలు మాత్రమే కాదు, భారతదేశ రూపురేఖలను మార్చిన ధీశాలి, దేశ సమగ్రత, సార్వభౌమాధికారం కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన అమరజీవి. బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విముక్తి పోరాటం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు ఆమె పరిపాలనా దక్షతకు నిదర్శనం. గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలనకు ఆమె చేసిన కృషి దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది. ఆమె చూపిన ధైర్యం,దేశభక్తి నేటి తరానికి ఆదర్శం అని కొనియాడారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరె ప్రేమలత శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోటగిరి తిరుపతి, చొప్పదండి మున్సిపల్ చైర్



పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, చొప్పదండి సింగిల్ విండో వైస్ చైర్మన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజనపురం చందు, కౌన్సిలర్స్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, వార్డ్ సభ్యులు, నాయకులు నెరుమట్ల మల్లేశం, మహేశుని మల్లేశం, దొంగరి రమేష్, పత్తిపాక నరేష్, నేరుమట్ల మోహన్, కుమ్మరి అంజయ్య, నర్సింగోజు శ్రీనివాస్, సోమిడి శ్రీనివాస్, నల్లాల అఖిల్, గ్రామ ప్రజలు నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు

రామడుగు, ప్రభాతవార్త :



రామడుగు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థిని, విద్యార్థు లకు మండల స్థాయి క్రీడా పోటీలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను శుక్రవారం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో మ్యూజికల్ చైర్స్, డ్రాయింగ్, కలరింగ్ తదితర పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి రంగనాథ శర్మ మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ సమాన అవకాశాలు కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, స్వతంత్రంగా జీవించాలనే సంకల్పం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్ర మాలు విద్యార్థుల మానసిక వికాసానికి, సామాజిక సమగ్రతకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రెడ్డి ఐఈఆర్పీ, తిరుమల దేవి స్పెషల్ ఎడ్యుకేటర్లు కె.వి. రావు, శ్రీ సుధాకర్విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత్ బచ్చన్ అభియాన్ పై అవగాహన

చొప్పదండి,ప్రభాతవార్త: సురక్షిత బచ్చన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం చొప్పదండి పట్టణంలోని పి ఎం శ్రీ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బాలల భద్రత, న్యాయపరమైన అవగాహన, బాలల పరిరక్షణ లక్ష్యంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, డిప్యూటీ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, ప్రభుత్వ న్యాయవాదులు హాజరై విద్యార్థులతో ముఖాముఖి చర్చలు నిర్వహించారు. లైంగిక నేరాల నుంచి బాలికల రక్షణ చట్టం పోక్సో, బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, వేధింపుల నుండి రక్షణ, పైలెట్ భద్రత, కాలంలో న్యాయ సహాయం పొందే ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అవగాహన కల్పించిన వారిలో రామాంజనేయులు, వరుణ్ కుమార్ తో పాటు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులుయామ తిరుపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణం

గ్రామస్తులను మెప్పించి పనులు ప్రారంభించిన సర్పంచ్

మల్యాల, ప్రభాతవార్త; ఎల్ నినో వంటి ప్రకృతి విపత్తు ప్రభావం నుండి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు తమ ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకొని భూగర్భ జలాలు పెంచుకోవాలని మల్యాల మండలం మద్దుట్ల గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి అన్నారు, రాబోయే కరువు పరిస్థితులను అధిగమించడానికి బుగర్భ జలాలు పెంచుకోవలసిన అవసరం ఉందని, ఇందుకోసం గ్రామస్తులు ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని కోరుతూ సర్పంచ్ తిరుపతి ఇంటింటా తిరిగి అవగాహన కల్పిస్తున్నారు, ఈ మేరకు శనివారం గ్రామానికి చెందిన 50 మంది ఇంకుడు గుంతలు నిర్మించుకుంటామని అంగీకరించడంతో నిర్మాణ పనులను ప్రారంభించారు, వి బి జి రామ్ జి ఆధ్వర్యంలో ఈ పనులను చేపడుతున్నట్లు సర్పంచ్ వివరించారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, కార్యదర్శి అజేందర్, కరోబార్ పవన్ రావు, జిపిఓ శంకర్ పాల్గొన్నారు,



ఘనంగా సిడబ్ల్యూఎస్ఎన్ ఎంపిక పోటీలు ప్రారంభం

చొప్పదండి,ప్రభాతవార్త: మండల స్థాయి ప్రత్యేక అవసరాలు గల సిడబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థుల క్రీడల ఎంపిక పోటీలను శనివారం చొప్పదండి మండల విద్యాధికారి జి జ్యోతి ప్రారంభించినారు. మండల విద్యాధికారి జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులంతా ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని తన తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడం చాలా ఆనందంగా ఉందని, మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు కె పుష్పలత మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కే కృష్ణ ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఉమాదేవి, భవితా సెంటర్ ఐ ఈ ఆర్ పి లు పి శ్రీనివాస్, డి పద్మ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణవేణి హైస్కూల్లో ఘనంగా మాక్ ఎన్నికలు

చొప్పదండి,ప్రభాతవార్త: శ్రీ కృష్ణవేణి హైస్కూల్లో విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియ, బ్యాలెట్ బాక్స్ పైన అవగాహన కల్పిస్తూ మాక్ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించారు. ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేయడం, ప్రచారం, ఓటింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఇంచార్జ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని రాజన్నకు మొక్కులు.

.వేములవాడ ప్రభాతవార్త:



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షి స్తూ సిరిసిల్ల నుంచి వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ చేపట్టిన సంకల్ప పాదయాత్రకు వేములవాడ పట్టణ బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నాయకులు పేర్కొన్నారు. మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్‌తో పాటు యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొని పాదయాత్రకు మద్దతు తెలిపారు.

భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.

.వేములవాడ ప్రభాతవార్త:



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వచనాలతో స్వాగతం పలికి వేదాశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ డీఈఓ ప్రతాప నవీన్ కుమార్ శేషవస్త్రం, పీఆర్వో పెరిక శ్రీనివాస్ లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ విశ్రాంత ఉద్యోగులకు ఘన వీడ్కోలు.

.వేములవాడ ప్రభాతవార్త:



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ప్రధాన అర్చకులు మామిడిపల్లి రాములు, స్వీపర్ కె.కొమురయ్యలకు శనివారం భీమేశ్వర సదన్‌లో ఘనంగా వీడ్కోలు సత్కారం నిర్వహించారు.అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, డీఈఓ ప్రతాప నవీన్ కుమార్ ఆలయ సిబ్బందితో కలిసి శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదం, రాజన్న జ్ఞాపిక అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి మర్రిమడ్ల ఏకలవ్య విద్యార్థులు

ప్రభాత వార్త కోనరావుపేట



ఆదిలాబాద్ క్లస్టర్ స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన మర్రిమడ్ల ఏకలవ్య పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.బాలుర విభాగంలో 7 మంది, బాలికల విభాగంలో 5 మంది ఎంపిక కావడం విశేషం. వీరు నవంబర్ 57న టేకులపల్లి (భద్రాద్రి కొత్తగూడెం) లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ రామ్ సూరత్ యాదవ్, పీఈటీలు సుధాకర్, సౌమ్యరాయి అభినందించారు.

ఆశిరెడ్డిపల్లి పాఠశాలలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

చందుర్తి: ప్రభాతవార్త



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ఆశిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రజిత మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం దేశంలోని సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యతకు పునాదులు వేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఐక్యత, సోదరభావం, దేశభక్తి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుఅర్చిత, మోనిక, విద్యార్థులు పాల్గొని జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు.

ముదిరాజులను బీసీఏలో చేర్చవద్దు

బీసీఏ లోని 57 ఉపకులాలకు అన్యాయం చేయవద్దు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బీసీ డీ గ్రూపులో ఉన్న ముదిరాజులను బిసి ఏ లో చేర్చుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీసీ ఏ కులాల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడప కోటేష్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ముదిరాజ్ లను బీసీ ఏ లో చేరిస్తే మా పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుంది అని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో చేర్చ వద్దు అని ప్రభుత్వాన్ని కోరారు. నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల నరసయ్య మాట్లాడుతూ బీసీ ఏ లో ముదిరాజ్ లను చేర్చ వద్దు అని అన్నారు. ఆర్థికంగా బీసీ ఏ కులాల కంటే మెరుగైన స్థాయిలో ఉన్నారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడప కోటేష్ కుమార్, నాయి బ్రాహ్మణ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల నరసయ్య, మేదరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లచ్చయ్య జంగం సంఘం జిల్లా కోశాధికారి కిన్నెర సురేష్,ఇతర సంఘాల నాయకులు సత్యం, కాశీనాథం తదితరులు పాల్గొన్నారు.

బోయిన్ పల్లి మండలం ను రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలం గా ప్రకటించాలి

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు లెంకల సత్యనారాయణ రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు లెంకల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బోయిన్ పల్లి మండలం ను కరువు మండలం గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో కరువు ప్రభావం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే మండలంలో సర్వే నిర్వహించి కరువు మండలంగా ప్రకటించాలని తెలిపారు .లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చందుర్తి/ ప్రభాతవార్త

విద్యుత్ అధికలోడు నేపథ్యంలో విద్యుత్తు పనుల నిమిత్తం ఆదివారం చందుర్తి గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చందుర్తి విద్యుత్ శాఖ ఏ ఈ పృథ్వీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.చందుర్తి గ్రామంలో విద్యుత్ సరఫరాలో వస్తున్న ఓవర్‌లోడ్ సమస్యను నివారించేందుకు. మెరుగైన సేవలందించేందుకు, లోడ్ రిలీఫ్ పనులలో భాగంగా నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు.అత్యవసర పనుల నిర్వహణ లో భాగంగా ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు చందుర్తి గ్రామంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుందని ఏఈ తెలిపారు. ఈ విషయాన్ని రైతులు. గృహ వినియోగదారులు గమనించాలన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త



: రుద్రంగి మండల కేంద్రంలోని పోలీస్టేషన్‌లో ఉక్కు మనిషి సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఎస్ఐ మోతిరాం ఆధ్వర్యంలోఎస్ఐ రవీంధర్, పోలీస్ సిబ్బంది శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీంధర్ మాట్లాడుతూ.. ఉక్కు మనిషి సర్దార్ వల్లాభాయ్ పటేల్‌సేవలు మరువలేనివని అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా ఎనలేని సేవలు అందించి, దేశ సమైక్యతకు పాటుబడిన మహనీయుడు సర్దార్ వల్లాభాయ్ పటేల్‌అని కొనియాడారు. వారిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలతో పాటు తదితరులుపాల్గొన్నారు.

వేములవాడ వార్త

ఎల్ ని నో పట్ల రైతుల ప్రమాదంగా ఉండాలి

సింగిల్ విండో చైర్మన్ ప్రభాకర్

చందుర్తి : ప్రభాతవార్త



ఎల్ ని నో పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సింగిల్ విండో చైర్మన్ గసికంటి ప్రభాకర్ అన్నారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో సాగుభూమి సంరక్షణ. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో యాసంగి సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అధిక నీటి అవసరమున్న పంటల సాగుపై పునరాలోచించాలని, పరిస్థితులకు అనుగుణంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, స్వల్పకాలిక పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో క్రాప్ హాలిడే అంశాన్ని పరిశీలించాలని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సహజన్ మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు , ఎంపీడీఓ రాధ , ఉపాధి హామీ ఏపీవో రాజయ్య విద్యుత్ శాఖ ఏఈ పృథ్వి వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రంలో 32 మంది లబ్ధిదారులకు 32 లక్షల 32 వేల 512 రూపాయల చెక్కులను ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ సంక్షేమ పథకాలను ఆపకుండా పేద ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భూపతి. ఆర్ఐ మహేందర్. జి పి ఓలు. లబ్ధిదారులు పాల్గొన్నారు

ఎల్ నో ప్రభావాలపై రైతులు జాగ్రత్తగా ఉండాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని కొత్త పేట గ్రామం లో వాతావరణ పరిస్థితులు ఎలినో ప్రభావాలపై రైతులకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం ఎలినో వల్ల ఉందని తెలిపారు. మొక్కజొన్న ,సెనగ ,పెసర ,మినుము, పొద్దుతిరుగుడు, నువ్వులు మొదలైన పంటలు వేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రణీత రెడ్డి , గ్రామ సర్పంచ్ ఇల్లందుల రాజు వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఢిల్లీకి తరలిన కాంగ్రెస్ నేతలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్తంభం పెళ్లి మాజీ ఎంపీటీసీ అక్కెన పల్లి ఉపేందర్ , యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు శాలివాహన శ్రీనివాస్ ఉన్నారు.

ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న మంథని

కాషాయ మయంగా మారిన పట్టణం

నేడు దత్త పీఠాధిపతిరా

మంథని ప్రభాతవార్త:





దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి నేడు ఆదివారం ఆధ్యాత్మిక కేంద్రమైన మంథని కి రానున్న నేపథ్యం లో మంథని పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోవడమే కాకుండా మంథని పట్టణం కాషాయమయంగా మారింది. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధ వహించి అవధూత శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిని మంథని కి తీసుకురానున్న నేపద్యంలో పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం అత్యంత సుందరంగా అలంకరించారు. అదేవిధంగా భూపాలపల్లి జిల్లా ధన్వాడ నుండి ప్రత్యేక వాహనంలో మంథని వస్తున్న శ్రీ గణపతి సచ్చిదానంద స్వామికి పాత పెట్రోల్ బంక్ చౌరస్తా నుండి ఆహ్వాన తోరణాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా అంబేద్కర్ చౌరస్తా గాంధీ చౌక్, శ్రీపాదచౌక్ నుండి పట్టణ ప్రధాన రింగ్ రోడ్డు మీద శివ కిరణ్ గార్డెన్స్ వరకు కాషాయ రంగు జెండాలను కట్టి స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా గణపతి సచ్చిదానంద స్వామీజీ తిరిగి వెళ్ళిపోవటానికి ప్రత్యేక హెలికాప్టర్ ఏర్పాటు చేయడంతో గోదావరిఖని వెళ్లే ప్రధాన రహదారి పక్కన హెలీ ప్యాడ్ ను చేశారు. పట్టణంలోని ప్రధాన రోడ్లు శుభ్రపరచడంతో పాటు రోడ్లకు ఇరువైపున బ్లీచింగ్ పౌడర్ చల్లించి అందంగా ముస్తాబు చేశారు. అదేవిధంగా శివ కిరణ్ గార్డెన్స్ లో పీఠాధిపతి ప్రవచనాల కోసం తరలివచ్చే భక్తజనం కోసం ప్రత్యేక ఏర్పాటను చేశారు. ఎల్ఈడి స్క్రీన్ లతోపాటు వచ్చే భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పీఠాధిపతి పర్యటన ఏర్పాట్ల కోసం టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు, సచిన్త, మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు. మైసూర్ దత్త పీఠం నుండి ప్రత్యేక హెలికాప్టర్లో కాటారం మండలం ధన్వాడ చేరుకుని పీఠాధిపతి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కుటుంబ సభ్యులు చే నిర్మించబడిన శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో ప్రత్యేక పూజలతో పాటు హోమ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం రోడ్డు మార్గంలో మంథని పట్టణానికి చేరుకొని ఇక ఈ ప్రాంత భక్తుల కోసం అమూల్యమైన ప్రవచనాలను వినిపించనున్నారు. మహిళల ప్రత్యేక పారాయణాలు దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి మంథనికి రానున్న నేపథ్యంలో పట్టణంలోని మహిళలు శివ కిరణ్ గార్డెన్స్ లో ప్రత్యేక పారాయణాల నిర్వహించనున్నారు. వీటిలో లలిత పారాయణం, విష్ణు సహస్రనామాలు, సౌందర్యలహరి తో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి మంథని పర్యటన నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వామీజీ పర్యటించిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా భద్రత ఏర్పాటు చేశారు. దీనికోసం అదనపు బలగాలను ఏర్పాటు చేశారు.

కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలి ఎస్వోటు జిఎం

రామగిరి ప్రభాతవార్త

కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలని రామగుండం3 ఏరియా ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్ అన్నారు.రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ !! గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఆర్.జి3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలను రామగుండం3 ఏరియా ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం ప్రతి సంవత్సరం వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన సింగరేణి పేరు నిలబెట్టాలని కోరారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు,యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, క్రీడల సమన్వయ కర్త బుర్ల సదానందం, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏఎల్పీ గనిని సందర్శించిన డైరెక్టర్ (ఈ అండ్ ఎం)

రామగిరి ప్రభాతవార్త



సింగరేణి అడ్రియాల లాంగ్‌వాల్ (ఏఎల్పీ) గనిని శనివారం డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం.తిరుమలరావు సందర్శించారు.ఈ సందర్భంగా వివిధ విభాగాలను సందర్శించి, లాంగ్‌వాల్ మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. ముఖ్యంగా గనిలో బొగ్గు ఉత్పత్తికి వినియోగిస్తున్న ఆధునిక యంత్రాలు, వాటి పనితీరు, యాంత్రిక పరికరాల నిర్వహణ, ఉత్పత్తి ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో సమీక్షి ంచారు.గనిలో యంత్రాల నిరంతర పనితీరును కొనసాగించేందుకు తీసుకుంటున్న చర్యలు, యంత్రాల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాల గురించి, 4వ ప్యానల్ పనుల పురోగతిపై అధికారులను ఆడిగి తెలుసుకున్నారు. గని కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా కొనసాగేందుకు అవసరమైన సూచనలు చేశారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో కొనసాగుతున్న కార్యకలాపాలు, ఉత్పత్తి లక్ష్యాలు, యంత్రాల పనితీరు, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించిన వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు వివరించారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించు కోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ బాలరాజు, మేనేజర్ పెంచలయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మంథనిలో అధిక ధరల దందా

కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త

మంథని ప్రభాతవార్త



:మంథని పట్టణంలో కిరాణా దుకాణాలు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో ఇష్టారాజ్యంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారని, అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త నాయిని సంతోష్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. శనివారం ఆయన కలెక్టరేట్ లో వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ మంథని పట్టణంలో నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడికి భారంగా మారాయన్నారు. గ్యాస్ ధరలు పెరిగాయనే సాకుతో గత ఏడాది పెంచిన టిఫిన్, భోజనం ధరలు గ్యాస్ ధరలు తగ్గినా ఇప్పటివరకు తగ్గించలేదన్నారు. హోటళ్లలో ఒక ప్లేట్ ఇడ్లీ, దోశ ధరలు అమాంతం పెంచేశారని, క్వాలిటీ మాత్రం దిగజారిందని ఆరోపించారు. అలాగే కిరాణా దుకాణాల్లో బియ్యం, నూనె, పప్పులు తదితర నిత్యావసర సరుకులను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని, బిల్లులు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఆహార, పౌర సరఫరాల శాఖ, తూనికలు, కొలతల శాఖ అధికారులు మంథని పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మేవారిపై, రేటు లిస్టు ప్రదర్శించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు నాయిని సంతోష్ తెలిపారు. సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో నిత్యావసరాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

బాలల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత

సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాడి

ముత్తారం కేజీబీవీలో న్యాయ అక్షరాస్యత కార్యక్రమం

ముత్తారం, ప్రభాతవార్త:

బాలల హక్కులను కాపాడటం, వారిపై లైంగిక నేరాలను అరికట్టడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాడి అన్నారు. శనివారం ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) న్యాయ అక్షరాస్యత శిబిరంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాడి చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు తమ హక్కులు, మంచి స్పర్శచెడు స్పర్శ, అపరిచితులు లేదా తెలిసిన వ్యక్తుల నుంచి ఎదురయ్యే ప్రమాదాలపై వయస్సుకు తగిన అవగాహన కల్పించాలని సూచించారు. పోక్సో చట్టంలోని నిబంధనలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అవగాహన ఉండాలన్నారు. పాఠశాలలు విద్యాబోధనతో పాటు బాలల భద్రతకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కె. రఘోత్తం రెడ్డి, ముత్తారం ఎస్ ఐ ఎన్.రవికుమార్, న్యాయవాదులు శశిభూషణ్ కాచే, కె.సాధన్ కుమార్, మంథని శ్రీనివాస్, రెండ్ల సతీష్ పాల్గొన్నారు.

మంథని వార్త



సీనియర్ జర్నలిస్టుకు కాంగ్రెస్ నేత పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఏలువాక కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు పూదరి సర్వేష్ గౌడ్ శనివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.

ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభించి

టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు శనివారం ప్రారంభించారు.నూతనంగా ఏర్పాటు చేసిన ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ వినియోదారులకు మెరుగైన సేవలు అందిస్తూ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాపార కార్యక్రమానికి విజయ వంతంగా కొనసాగాలని, ఆకాంక్షి ంచి బ్రాంచ్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెండ్ల శారద కుమారస్వామి, రిజియాన్ మేనేజర్ పి. శ్రీనివాస్, అదికారులు బి శంకర్, బాబురావు, హైమలత, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఇందిరా గాంధీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

ముత్తారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్

కేశనపల్లిలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 42వ వర్ధంతి

ముత్తారం, ప్రభాతవార్త:



దేశ ఐక్యత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ అందించిన సేవలను ఎప్పటికీ మరువలేమని యువజన కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ పేర్కొన్నారు. భారత తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 42వ వర్ధంతిని ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పెగడ తిరుమల కుమార్, ఉప సర్పంచ్ సింగవేన సదయ్యతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ ధైర్యసాహసాలకు మారుపేరుగా నిలిచారని, దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేశారని అన్నారు. ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటంతో పాటు పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆమె పాలనలో ప్రాధాన్యత లభించిందని వివరించారు. దేశ ప్రగతి కోసం ఆమె చేసిన కృషి భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలు సాగు చేయాలి

సిరికొండలో ఖేత్ బచావ్ అభియాన్ కార్యక్రమం

వ్యవసాయ అధికారి అక్షి త

బుగ్గారం ప్రభాతవార్త

సిరికొండ గ్రామంలో శనివారం రోజున ఖేత్ బచావ్ అభియాన్ఖి కార్యక్రమం భాగంగా రైతులకు పంటల మార్పిడి, నీటి పొదుపు పద్ధతులపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారి అక్షిత మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి పంటల ఎంపికలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రైతులు తమ భూముల స్వభావం, నేల రకం, అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిగణలోకి తీసుకొని కంది, పెసర, మినుము, శనగ, జొన్న, మొక్కజొన్న వంటి పంటలతో పాటు నువ్వులు, కుసుమ వంటి నూనెగింజల పంటలు కూడా సాగు చేయాలని తెలిపారు. తక్కువ పంటకాలం కలిగిన కూరగాయలు,ఆకుకూరల సాగు కూడా లాభదాయకమేనన్నారు.అలాగే భూసార పరీక్షల ప్రాముఖ్యతను, మట్టి నమూనాలను సేకరించే విధానం వివరించారు.రైతులు భూసార పరీక్షలు



చేయించుకుని, ఖిభూసార ఆరోగ్య కార్డుల ఆధారంగానే ఎరువులను వాడాలి. యూరియా వంటి నత్రజని ఎరువులను మోతాదుకు మించి వాడకుండా, ప్రధాన పోషకాలను సమతుల్యంగా అందిస్తే సాగు ఖర్చులు తగ్గుతాయి. పంట ఆవేశాలను కాల్చకుండా కలియదున్నుకుంటే మట్టిలో సేంద్రీయ కర్బనం పెరిగి నేల సారవంతం అవుతుందన్నారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించకపోతే సంబంధిత విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. ఆయిల్ పామ్ మీద దృష్టి సారించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గజ్జెల విజయ్, విస్తరణ అధికారి శ్రీనివాస్, ఆయిల్ పామ్ ప్రతినిధి రమణ రైతులు పాల్గొన్నారు.

రోడ్డు కోసం జగదేవ్‌పేట గ్రామస్థుల రాస్తారోకో

మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్

వెల్గటూర్, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండలం వెల్గటూర్ నుంచి జగదేవ్‌పేట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై అడుగడుగునా భారీ గుంతలు ఏర్పడటంతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులు, రైతులు, వాహనదారులు, నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు ఈ రహదారిపై ప్రయాణించాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఏళ్ల తరబడి రహదారి సమస్యను ఎదుర్కొంటున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చిన్నపాటి వర్షం కురిసినా గుంతల్లో నీరు నిలిచి రహదారి ఎక్కడుందో, గుంతలు ఎక్కడున్నాయో గుర్తించలేని పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో వెల్గటూర్ నుంచి జగదేవ్‌పేట వరకు నాణ్యమైన డాంబర్ రోడ్డు నిర్మించాలని



డిమాండ్ చేస్తూ గ్రామస్థులు శనివారం ఉదయం రాస్తారోకో నిర్వహించారు. రహదారి సమస్యను వెంటనే పరిష్కరించాలని, మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ స్పందించి తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు.తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా నాణ్యతా ప్రమాణాలతో శాశ్వత రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రహదారి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రాత్రివేళ అక్రమంగా మట్టి దందా

అడ్డుకున్న గొల్లపల్లి సర్పంచ్ భర్త, ఉపసర్పంచ్

మూడు టిప్పర్లు, ఒక ప్రొక్లెయిన్ సీజ్.. మరో టిప్పర్‌పై చర్యలకు సిద్ధం

గొల్లపల్లి, అక్టోబర్ 31 (ప్రభాతవార్త):

గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట, భీముని గుట్ట వద్ద మట్టి అక్రమ రవాణా మాఫియా రెచ్చిపోతోంది ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళల్లో బీముని గుట్ట క్రషర్ గుట్ట నుంచి మట్టిని తరలిస్తున్న వ్యవహారాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు అడ్డుకున్నారు.గత 15 రోజులుగా మండల కేంద్రంలోని క్రషర్ సమీపంలోని భీముని గుట్ట నుంచి అబ్బాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న రైస్ మిల్లుకు రాత్రివేళ గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న ఈ అక్రమ మట్టి రవాణాపై సమాచారం అందుకున్న సర్పంచ్ నల్ల నీరజ భర్త సతీష్ రెడ్డి, ఉపసర్పంచ్ గురుజాల బుచ్చిరెడ్డి రంగంలోకి దిగి వాహనాలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో అప్రమత్తమైన గ్రామ సర్పంచ్ నల్ల నీరజ భర్త నల్ల సతీష్ రెడ్డి, ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో మట్టి తరలిస్తున్న టిప్పర్లను అడ్డుకున్నారు. డ్రైవర్లను నిలదీయడంతో డ్రైవర్లు వాహనాలను అక్కడే వదిలి పారిపోయారు వెంటనే రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని నాలుగు టిప్పర్లను గుర్తించారు. అయితే వాటిలో ఒక టిప్పర్‌ను అప్పటికే అక్కడి నుంచి తరలించగా, మిగిలిన మూడు టిప్పర్లతో పాటు మట్టి తవ్వకాలకు ఉపయోగిస్తున్న ఒక ప్రొక్లెయిన్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు



తహసీల్దార్ మజీద్ తెలిపారు. అక్కడి నుంచి తరలించిన మరో టిప్పర్‌పై కూడా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారుప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిమైనింగ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, నిబంధనలకు విరుద్ధంగా రాత్రింబవళ్లు ప్రొక్లెయిన్‌లు,టిప్పర్లతో మట్టిని తరలిస్తుండడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది.అక్రమ మట్టి తరలింపుపై సమగ్ర విచారణ చేపట్టాలిక్రషర్ గుట్టల నుంచి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే పర్యావరణానికి నష్టం వాటిల్లడంతో పాటు సహజ వనరులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో జరుగుతున్న మట్టి తవ్వకాలు, రవాణాపై అధికారులు సమగ్ర విచారణ జరిపి అక్రమ తవ్వకాలు జరిపిన సంబంధిత బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బొంకూరు గ్రామానికి బస్సు సౌకర్యం ప్రారంభం

మంత్రి అడ్లూరి చొరవతో గ్రామ ప్రజల చిరకాల సమస్యకు పరిష్కారం

గొల్లపల్లి, అక్టోబర్ 31 (ప్రభాతవార్త):

మండలంలోని బొంకూరు గ్రామ ప్రజల చిరకాల ప్రయాణ ఇబ్బందులకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు సుమారు రెండు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించిన స్థానిక సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్ బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ను కోరారు.గ్రామ ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆర్టీసీ డిపో మేనేజర్‌తో మాట్లాడి బొంకూరు గ్రామం మీదుగా బస్సు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి చొరవతో శనివారం బొంకూరు గ్రామం మీదుగా బస్సు సర్వీసును ప్రారంభించారు.



ఈ సందర్భంగా సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్ బస్సుకు ప్రారంభోత్సవం చేశారు.గ్రామ ప్రజల రవాణా సమస్యను పరిష్కరించడంలో మంత్రి చూపిన చొరవపై బొంకూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి బస్సు సౌకర్యం కల్పించినందుకు మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌కు, ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్,గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీధర్, సోషల్ మీడియా ఇన్‌చార్జి కనపర్తి ప్రవీణ్ రావు, ప్రసాద్ రావు, క్యాస సాగర్, బెల్లం గంగారం, మాదాసు గంగారం, కోయడ అంజి, సాంబార్ వెంకన్న, సంద గణేష్, సాయివేణి రాజన్న, బలిజపల్లి లచ్చన్నతో పాటు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మపురి వార్త

ధర్మపురి విద్యార్థినికి అథ్లెటిక్స్‌లో వెండి పతకం

ధర్మపురి, ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో ధర్మపురి మైనారిటీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎన్. లస్మిత వెండి పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్14 విభాగం 200 మీటర్ల పరుగు పందెంలో ఆమె ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది.విద్యార్థిని సాధించిన విజయంపై పాఠశాల ప్రిన్సిపల్ సి.హెచ్. సాహిత్య హర్షం వ్యక్తం చేశారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు జి. భారతి, ఉపాధ్యాయ బృందం, పట్టణ ప్రముఖులు లస్మితను అభినందించారు.

ఇందిరా గాంధీ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం: మంత్రి అడ్లూరి

ధర్మపురి, ప్రభాతవార్త:



మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు, ప్రజా సంక్షేమం కోసం ఆమె అనుసరించిన విధానాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానిగా అనేక సవాళ్లను ఎదుర్కొంటూ దేశ ప్రగతికి ఇందిరా గాంధీ విశేష కృషి చేశారని అన్నారు. పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆమె తీసుకున్న నిర్ణయాలు ప్రజాసంక్షేమ పాలనకు దిశానిర్దేశం చేశాయని పేర్కొన్నారు. ఆమె చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి , సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాసేపు బాలగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీపిరిశెట్టి రాజేష్,వేముల రాజేష్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

తండ్రిని చంపిన తనయుడు



ధర్మపురి, ప్రభాతవార్త

:ఆస్తి తగాదా కారణంగా తండ్రి హత్యకు దారితీసిన ఘటన ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై సుధాకర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన మేడిపల్లి వెంకటేశం (60)ను ఆయన కుమారుడు మేడిపల్లి లక్ష్మ ణ్ కర్రతో దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందాడు.తండ్రి వెంకటేశంతో ఆస్తుల విషయంలో కుమారుడు లక్ష్మ ణ్ గొడవపడి,కర్రతో దాడి చేశాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన వెంకటేశం అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీసులు తమ కుటుంబ సంక్షేమం కంటే సమాజ సంక్షేమానికే అధిక ప్రాధాన్యతనిస్తూ నిరంతరం విధులు నిర్వహిస్తారని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. పోలీస్ శాఖలో 37 సంవత్సరాల పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ మొహద్ అబ్దుల్ జలీల్‌ను శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పోలీసు విధులు నిర్వహించే క్రమంలో అధికారులు ఎన్నో సవాళ్లు, ఒడిదుడుకులను ఎదుర్కొంటారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందిస్తారని కొనియాడారు. అలాంటి వారి అంకితభావం, సేవానిరతి భవిష్యత్ తరాల పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతూ ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,



ప్రతిరోజూ యోగా లేదా వ్యాయామం చేయాలని సూచించారు. కుటుంబంతో కలిసి ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవితం కొనసాగించాలని అభిలషించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐలు శేఖర్, మల్లేశం, రమేష్, సీసీ సందీప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, పదవీ విరమణ పొందిన అధికారి కుటుంబ సభ్యులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

21 ఏళ్ల హోంగార్డు సేవలకు ఘన వీడ్కోలు

బెల్లంపల్లి సబ్‌యూనిట్ హోంగార్డు ఖాదర్ అహ్మద్‌కు సన్మానం

పూలమాల, శాలువా, జ్ఞాపికతో ఆత్మీయంగా సత్కారం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీస్ శాఖలో 21 సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించిన హోంగార్డు షైక్ ఖాదర్ అహ్మద్ సేవలు అభినందనీయమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. బెల్లంపల్లి సబ్‌యూనిట్‌కు చెందిన హోంగార్డు ఖాదర్ అహ్మద్ (హెచ్‌జీ841) ఉద్యోగ విరమణ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ శాఖలో అందించిన సేవలను సీపీ ప్రత్యేకంగా ప్రశంసించారు. పూలమాల వేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. 21 ఏళ్ల పాటు విధుల పట్ల నిబద్ధతతో పనిచేసిన ఖాదర్ అహ్మద్‌ను అభినందిస్తూ, ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ



సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ పెద్దన్న, రమేష్, సీసీ సందీప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్ కుమార్, మంచిర్యాల జిల్లా హోంగార్డ్స్ ఇన్‌చార్జ్ ఏఆర్ఎస్ఐ బి. రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీలకు రామగుండం నుంచి ముగ్గురు..!

రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ ఎంపికల్లో మూడు స్వర్ణాలు, ఒక రజతం

గోదావరిఖని, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి కరాటే ఎంపిక పోటీల్లో రామగుండం విద్యార్థులు పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత పొందారు. అండర్14 విభాగంలో ముగ్గురు స్వర్ణ పతకాలు, ఒకరు రజత పతకం సాధించారు. ఈ ఫలితాలతో డిసెంబరులో పంజాబ్‌లోని లూధియానాలో జరగనున్న జాతీయస్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) కరాటే పోటీలకు ముగ్గురు ఎంపికయ్యారు.జగిత్యాలలోని స్వామి వివేకానంద ఇండోర్ స్టేడియంలో అక్టోబరు 29 నుంచి 31 వరకు 70వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఇందులో 25 కేజీల విభాగంలో ఎం.కార్తికేయన్, 34 కేజీల విభాగంలో హేమలత మహాజీ, 42 కేజీల విభాగంలో బి.సహస్ర స్వర్ణ పతకాలు సాధించారు. 46 కేజీల విభాగంలో బి.ఆశ్రిత రజత పతకం గెలుచుకున్నారు.జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులతోపాటు వారికి శిక్షణ ఇచ్చిన కోచ్ కరాటే శ్రీనివాస్‌ను జపాన్ షిటోరియో కరాటే స్కూల్ అధ్యక్షుడు ఎం.రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, శోభారాణి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మల్లేశం అభినందించారు. సీనియర్ ఇన్‌స్ట్రక్టర్లు ఎస్.శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్ పటేల్, బి.పరమేష్, నిదిష్‌కుమార్, రోహిత్‌కుమార్, సంజన, శుభశ్రీ, ఎం.ముక్తిశ్రీ, స్నేహ సుల్తానా, అభిజ్ఞ, ఏ.శ్రవణ్‌కుమార్, స్పందన క్లబ్ కార్యదర్శి డాక్టర్ కె.నరేంద్ర సోనీ, స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీరామ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

డీఎంహెచ్ఓ డాక్టర్ పవిత్ర

పీసీపీఎన్‌డీటీ జిల్లా స్థాయి సలహా మండలి సమావేశం

ప్రైవేట్ ఆసుపత్రులపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త: గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడే ప్రైవేట్ ఆసుపత్రులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర హెచ్చరించారు. శనివారం పెద్దపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో తన చాంబర్‌లో పీసీపీఎన్‌డీటీ జిల్లా స్థాయి సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతకుముందు ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మి భవాని సమావేశానికి హాజరైన వారిని ఆహ్వానించి, పీసీపీఎన్‌డీటీ చట్టం, దాని పరిధిలోని సేవల గురించి వివరించారు. ప్రతి నెలా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో కలిసి ఫారం ఎఫ్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లింగ నిష్పత్తిలో వ్యత్యాసం ఉన్న ప్రాంతాలపై మరింత పర్యవేక్షణ పెంచాలని కే. రాజగోపాల్ సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు గుర్తిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. డెకాయ్ ఆపరేషన్ల ద్వారా నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులను గుర్తించి క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తామని డీపీఆర్ఓ తిరుమల వెల్లడించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, గైనకాలజిస్టులు, పీడియాట్రిషన్లు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ అతుల్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డీపీఎచ్ఓ దయామణి, ఎన్జీవో సంస్థల అధ్యక్షురాలు స్వప్న రెడ్డి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

మల్యాల మెడికల్ ఆఫీసర్ సిరికొండ శ్రీజ



మల్యాల, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి ఆరోగ్యకరమైన మనసు కలిగి మానసిక ఆందోళనలకు గురి కావద్దని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిరికొండ శ్రీజ అన్నారు, శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, బాగోద్వేగాల సమతుల్యతపై అవగాహన కల్పించారు, మానసిక అనారోగ్య సమస్యలకు చికిత్స అందుబాటులో ఉందని సహాయం కోరడం బలహీనత కాదని అది ధైర్యానికి నిదర్శనం అన్నారు, ప్రతి విద్యార్థికి మానసికంగా ప్రశాంతమైన ఆరోగ్యకరమైన ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని కల్పించాలని ఇందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు, విద్యార్థు లు చదువులో ఒత్తిడి పరీక్షల భయం ఆందోళన నిరాశ తోటి విద్యార్థులు వేధింపులు స్నేహితుల ఒత్తిడి మొబైల్ ఫోన్ అధిక వినియోగమతి సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీటన్నిటికీ మానసిక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం అవసరమైన కౌన్సిలింగ్ అందించడం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు,

తెలంగాణ రక్షణ సేన జిల్లా ఆరోగ్య విభాగం జిల్లా అధ్యక్షులుగా గుండేటి తిరుపతి



చొప్పదండి,ప్రభాతవార్త: తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లాఆరోగ్య విభాగం జిల్లా అధ్యక్షులుగా గుండేటి తిరుపతి నియామకం అయ్యారు. చొప్పదండి మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన గుండేటి తిరుపతి నియమిస్తూ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గుండేటి తిరుపతి మాట్లాడుతూ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, చిత్తశుద్ధితో నిర్వహిస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవితకి, జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్ర సాద్ కు పార్లమెంట్ ఇంచార్జి లింగంపేల్లి నాగరాజుకు, జిల్లా నాయకులు మ్యాకల తిరుపతికి జిల్లా కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు.

అండర్19 ఎస్.జి.ఎఫ్ అథ్లెటిక్స్ పోటీల్లో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

చొప్పదండి,ప్రభాతవార్త:

కరీంనగర్‌లోని మానేరు డ్యామ్ సమీపంలో గల ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఈరోజు నిర్వహించిన అండర్19 ఎస్.జి.ఎఫ్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్, రుక్మాపూర్ విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం ఐదు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. బంగారు పతకాలు ఆర్. అభిషేక్ 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పి. జెశ్వంత్ 200 మీటర్ల పరుగు డి. సిద్ధార్థ 400 మీటర్ల పరుగులో సాధించారు. వెండి పతకాలు డి. వర్షిత్ 400 మీటర్ల పరుగు జి. మనోహర్ 5 కిలోమీటర్ల పరుగులో సాధించారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థులను వారికి శిక్షణనిచ్చిన పీఈటీలు సుమన్, విక్రమ్‌లను పాఠశాల డైరెక్టర్ రాజదత్త, ప్రిన్సిపాల్ పి. దేవేందర్, ఎస్‌వీపీ కె. శ్రీనివాస్, జేవీపీ ప్రమోద్ రాజ్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



నేరస్తులకు శిక్షలు.. బాధితులకు సత్వర న్యాయం

!కరీంనగర్‌లో 41.73 శాతానికి పెరిగిన కన్విక్షన్ రేటు.. 25వ నేర నిరూపణ నమోదు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:నేరస్తులకు తగిన శిక్షలు పడేలా పక్కా సాక్ష్యాధారాలతో కేసులను న్యాయస్థానాల్లో సమర్థవంతంగా నిరూపించడంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ గణనీయమైన పురోగతి సాధించింది. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, పర్యవేక్షణ, మార్గదర్శకత్వంలో, సీసీఆర్ బి ఏసీపీ శ్రీనివాస్ జి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, ప్రాసిక్యూషన్, కోర్టు సిబ్బంది సమన్వయంతో 2026 సంవత్సరంలో కన్విక్షన్ రేటు 41.73 శాతానికి ేరింది. గతేడాది (2025) ఇది 33.70 శాతంగా నమోదైంది.2026లో ఇప్పటివరకు న్యాయస్థానాల్లో పరిష్కారమైన 2,013 క్రిమినల్ కేసుల్లో 840 కేసుల్లో నేరం రుజువై నిందితులకు శిక్షలు పడ్డాయి. వీటిలో 7 హత్య కేసుల్లో జీవిత ఖైదు విధించగా, పలు తీవ్రమైన నేరాల్లోనూ నిందితులకు కఠిన కారాగార శిక్షలు ఖరారయ్యాయి.తాజా తీర్పులతో 25కు చేరిన నేర నిరూపణలు:తాజాగా, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడు అనుముల తిరుపతికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించారు. అలాగే, కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హత్య కేసులో ఆసాది కమలాకర్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. దీంతో ఈ ఏడాది కమిషనరేట్ పరిధిలో నేర నిరూపణల సంఖ్య 25కు చేరింది. ఇది కాకుండా కమిషనరేట్ పరిధిలో మొత్తం 7,398 డీడీ కేసులు పరిష్కారమయ్యాయి.అధికారులకు, సిబ్బందికి సీపీ



అభినందనలు:కేసుల్లో సమర్థవంతంగా దర్యాప్తు చేసి, నేర నిరూపణకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ గౌష్ ఆలం శాలువాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.హత్యాయత్నం కేసులో సత్కారం పొందినవారు: పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. లక్ష్మ ణ్, అప్పటి దర్యాప్తు అధికారి (ఇన్‌స్పెక్టర్) పి. విజ్ఞాన్ రావు, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ ఎ. నిరంజన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు ఎన్. రాజేందర్, కె. మధుసూధన్.హత్య కేసులో సత్కారం పొందినవారు: పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. ప్రతాప్, అప్పటి దర్యాప్తు అధికారి (ఇన్‌స్పెక్టర్) టి. లక్ష్మీ బాబు, ఎస్‌హెచ్‌ఓ (ఇన్‌స్పెక్టర్) కె. సృజన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సి.హెచ్. భాస్కర్ రెడ్డి, సీఎమ్ఎస్ హెడ్ కానిస్టేబుల్ ఆర్. శ్రీనివాస్.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. కోర్టు కేసులను ముందుగానే సమీక్షి ంచడం, సాక్ష్యాధారాలను పటిష్టంగా సమర్పించడం, ప్రాసిక్యూషన్‌తో సమన్వయంతో ముందుకెళ్లడం వల్ల నేర నిరూపణ శాతం పెరిగిందని తెలిపారు. నేరాలకు పాల్పడేవారికి చట్ట ప్రకారం శిక్ష పడేలా చేసి, బాధితులకు సత్వర న్యాయం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

రైతులకు వరి విత్తన ఉత్పత్తిపై మెలకువలు

మానకొండూర్, ప్రభాతవార్త

: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ ఆధ్వర్యంలో శనివారం మానకొండూర్ మండల గట్టుదుద్దెనపల్లి గ్రామంలో, ప్రాథమిక సహకార సంఘం ద్వారా నాణ్యమైన విత్తన ఉత్పత్తి, సరఫరా వ్యవసాయ ఆహార అభివృద్ధి రైతులకు వరి విత్తనోత్పత్తి పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అవసరం మేరకే ఎరువులు, పురుగు మందులు వాడకం



చేయాలని రైతులను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా. పి. మధుకర్ రావు, కరీంనగర్ శాస్త్రవేత్త డా. జి. ఉషారాణి, తిరుపతి, ప్రశాంత్ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఎంసి వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,మాధవి సీడ్స్ అధినేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీడ్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు,రేమిడి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మానకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి రేమిడి శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రా చారి,ఏఎంసి చైర్మన్ రేవెల్లి రాజలింగం,ఊటూరు సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసి మాజీ



వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్లు తమ్మిశెట్టి రాజేష్,రామినేని రమణ,ఎర్రల కవిత,చిరంజీవి,అశోక్,ముక్కెర సతీష్,కాంగ్రెస్ నాయకులు వరహాల చారి, జీడి శ్యాంసుందర్, తోట శ్రీనివాస్,కనకం కుమార్,మడుపు ప్రేమ్ కుమార్,బుర్ర చంద్రాకర్ గౌడ్,మాశం రామకృష్ణ,కొండ్ర సురేష్, జీడి శ్యాంసుందర్, పిట్టల సత్తయ్య,మట్టెపల్లి ఆంజనేయులు, రాంబాబు,రామగిరి సారయ్య,బొల్లం నరేందర్,నీలేష్,మొగిలి,కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశానికి ఇందిరగాంధీ సేవలు మరువలేనివి

జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి,

మానకొండూర్, ప్రభాతవార్త

: దేశానికి ఇందిరమ్మ చేసిన సేవలు మరువలేనివి అని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి అన్నారు. శనివారం మానకొండూరు మండల కేంద్రంలో పల్లె మీద బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీందర్ చారి ముఖ్య అతిథిగా హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ.. గరీబీ హటావో నినాదంతో దళిత గిరిజన బహుజన వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ముందుకెళ్లిన ఘనత ఇందిరమ్మకే



దక్కిందన్నారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ రెవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు తమ్మిశెట్టి రాజేష్, రామినేని రమణ, ఎర్రల కవిత, చిరంజీవి, ముక్కెర సతీష్, కాంగ్రెస్ నాయకులు వరహాల చారి, తోట శ్రీనివాస్, కనకం కుమార్, మడుపు ప్రేమ్ కుమార్, బుర్ర చంద్రాకర్ గౌడ్, మాశం రామకృష్ణ, కొండ్ర సురేష్, పిట్టల సత్తయ్య, మట్టెపల్లి ఆంజనేయులు, రాంబాబు, రామగిరి సారయ్య, బొల్లం నరేందర్, నీలేష్, మొగిలి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

మన్నెంపల్లిలో ఘనంగా ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుకలు

విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త

:మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, దివంగత ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ రావుల కృష్ణ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ



దేశానికి విశేష సేవలందించారని, 20 సూత్రాల కార్యక్రమం ద్వారా పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీ సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మేడి అంజయ్య ,గ్రామ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కొత్తపల్లి, ప్రభాతవార్త

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బావుపేట వద్ద ఆర్టీసీ బస్సు, గ్రానైట్ బండరాయిని తీసుకెళ్లేందుకు వెళ్తున్న కంటైనర్ ఢీకొన్న ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు.ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్‌తో పాటు బస్సులో ముందు సీట్లలో కూర్చున్న ఐదుగురు ప్రయాణికులు గాయపడగా, వారిని 108 అంబులెన్స్‌లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాద విషయం తెలిసిన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఆర్టీసీ డీఎంతో ఫోన్‌లో మాట్లాడిన కలెక్టర్.. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యాధికారుల బృందం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన వైద్య సహాయం అందించాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు వైద్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి ంచాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని కలెక్టర్ భరోసా ఇచ్చారు. కరీంనగర్ ఆర్డిఓ ప్రత్యక్షంగా పర్యవేక్షి స్తున్నారనీ, గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు

పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త



:పోలీసు శాఖలో 42 సంవత్సరాల పాటు సుదీర్ఘ అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందిన ఏఎస్సై బాలుసాని అంజయ్య, ఏఆర్ఎస్సై బట్టు శ్రీనివాస్‌లను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో వీరిద్దరూ అందించిన విశేష సేవలను కొనియాడారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షిస్తూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్ కుమార్, ఆర్ఎస్ఐ తిరుపతి, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ కమిషనరేట్ సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

కరీంనగర్ ఇన్‌స్పెక్టర్ కాసర్ల శశిధర్‌కు 'కేంద్ర హోంమంత్రి దక్షతా పతకం 2026'



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:నేర విచారణ విభాగంలో విశేష ప్రతిభ కనబరిచిన కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ కాసర్ల శశిధర్‌ను ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు "కేంద్ర హోంమంత్రి దక్షతా పథకం - 2026" వరించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నం. 155/2019 హత్య కేసులో ఆయన అత్యుత్తమ దర్యాప్తు అధికారిగా వ్యవహరించారు. శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను పక్కాగా సేకరించి, కోర్టులో బలమైన ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఫలితంగా కరీంనగర్ ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు ఈ కేసులోని 15 మంది నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు, ఒక్కొక్కరికి రూ.1,500 చొప్పున జరిమానా విధించింది.శశిధర్ కనబరిచిన అపూర్వ వృత్తిపరమైన నైపుణ్యం, నిబద్ధతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇన్‌స్పెక్టర్ కాసర్ల శశిధర్‌ను కమిషనరేట్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కే కాకుండా తెలంగాణ పోలీస్ శాఖ మొత్తానికి ఎంతో గర్వకారణమని సీపీ పేర్కొన్నారు. ఈ విజయం తోటి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

వాగేశ్వరీ లో గ్రాడ్యుయేషన్ డే హంగామా

పట్టాలు అందుకున్న పట్టభద్రులు.. మెరిట్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త అక్టోబర్ 31:

మండల పరిధిలోని రామకృష్ణ కాలనీ లో గల వాగేశ్వరి విద్యాసంస్థల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలు అందజేయడంతో పాటు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఎస్‌బీటీఈటీ సెక్రటరీ ఏ. పుల్లయ్య మాట్లాడుతూ, విద్యార్థులు విద్య ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలను సమాజ అభివృద్ధికి ఉపయోగించాలని, ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథి జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ జగిత్యాల ప్రిన్సిపాల్ జి. నరసింహ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (తి।) రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను గమనిస్తూ విద్యార్థులు తమ భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి. శ్రీనివాస్



రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల విజయమే విద్యాసంస్థల విజయమని పేర్కొన్నారు. పట్టభద్రులందరికీ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గంద్ర శోభాదేవి, సొసైటీ సభ్యులు విశ్వనాథ్ వినోద్, సి.హెచ్. ప్రకాష్ రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఆర్. రామకృష్ణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమిషన్లపై ఉన్న శ్రద్ధ.. రైతుల కష్టాలపై ఎందుకు లేదు?

కరువు మండలాల ఎంపికలోనూ వివక్షా? ప్రభుత్వంపై రసమయి నిప్పులు

!తిమ్మాపూర్,ప్రభాత వార్త, అక్టోబర్ 31:

రాష్ట్రంలో రైతులు కరువు కోరల్లో చిక్కుకుని అల్లాడుతుంటే.. ప్రభుత్వం మాత్రం కరువు మండలాల ఎంపికలోనూ నిరక్ష ్యాన్ని ప్రదర్శిస్తోందని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పంటలు వేయొద్దని రైతులకు సూచిస్తున్న ప్రభుత్వం.. అన్ని మండలాలను కరువు జాబితాలో చేర్చడానికి వచ్చిన ఇబ్బందేమిటని ప్రశ్నించారు.తిమ్మాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ముందే తెలిసినా సాగునీటి విషయంలో ముందస్తు చర్యలు తీసుకోకుండా ఇప్పుడు రైతులను పంటలు వేయొద్దని చెప్పడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. గత పదేళ్లలో ఎండాకాలంలోనూ కాలువల్లో నీళ్లు పారాయని, నేడు సాగునీటి కోసం రైతులు ఎదురుచూడాల్సిన దుస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు.రాష్ట్రానికి నీరందించే కీలక ప్రాజెక్టులు మానకొండూరు నియోజకవర్గ పరిధిలో ఉన్నా రైతులకు సాగునీరు



అందించలేకపోవడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలో కరువు పరిస్థితులు కనిపిస్తున్నా వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అన్ని మండలాలకు న్యాయం చేయలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు.కమిషన్ల లెక్కలే తప్ప.. రైతుల కన్నీళ్లు కనిపించడం లేదా?నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సంక్షేమాన్ని పక్కనపెట్టి కమిషన్ల కక్కుర్తిపైనే దృష్టి పెట్టారని ఎమ్మెల్యేపై రసమయి తీవ్ర ఆరోపణలు చేశారు. రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యతను విస్మరిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.వారం రోజుల్లో అన్ని మండలాలను కరువు జాబితాలో చేర్చాలి. లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తాం. రైతుల హక్కుల కోసం పోరాటం ఆగదు! అని రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు.

గణపతి సచ్చిదానంద స్వామీజీ పర్యటన ఏర్పాట్ల పరిశీలించిన డిసిపి

మంథని ప్రభాతవార్త:

మంథనిలో దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శనివారం డిసిపి రామ్ రెడ్డి నాయక్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ పరిశీలించారు. మైసూర్ దత్త పీఠం పూజ్య గురుదేవులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారు ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు మంథనిలోని శివకిరణ్ గార్డెన్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఏసీపీ మడత రమేష్, వైస్ చైర్మన్



ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ , మంథని సీఐ బి. స్వామి , ఎస్ఐ ఎన్. సందీప్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోన్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానం మేరకు లోకకల్యాణం కోసం పూజ్య గురుదేవులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారు మంథనికి విచ్చేస్తున్నారని తెలిపారు.ఈ పవిత్ర కార్యక్రమానికి మహిళలు, ప్రజలు, మీడియా మిత్రులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు

ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

ఆర్జీత్రీ జిఎం సుంకర

రామగిరి ప్రభాతవార్త

సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఉక్కు మనిషి అని అందరూ అంటారని ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించిన గొప్ప నేత అని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా శనివారం జిఎం కార్యాలయం ఆవరణలో జాతీయ ఐక్యతా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి స్మరించు కున్నారు. అనంతరం అధికారులు, సిబ్బంది ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం అనంతరం నెహ్రూ మంత్రివర్గంలో హోం శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించిన ఉక్కుమనిషి అని, స్వాతంత్ర్యం వచ్చిన తొలినాలలో ఉన్న సంస్థానాలను ఆయన ఒప్పు, నేర్పుతో, పట్టుదలతో అన్ని సంస్థానాలను విలీనం చేసి సంపూర్ణ భారతదేశాన్ని నిర్మించి, హైదరాబాద్ సంస్థానాన్ని కూడా భారత్ లో ఆపరేషన్ పోలో ద్వారా విలీనం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు,యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్ఓటుజిఎంలు బండి సత్య నారాయణ, యం.రామ్మోహన్, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, యం డి.ఆసిఫ్, తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మరణంలోనూ మానవత్వం

ఇద్దరికి చూపునివ్వనున్న వృద్ధురాలి నేత్రాలు

తల్లి చివరి చూపును సజీవంగా ఉంచిన కుటుంబ సభ్యులు

అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం సెంటినరీ కాలనీ రామ్‌నగర్‌కు చెందిన కచ్చకాయల ఓదెమ్మ (85) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషాదంలోనూ ఆమె కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. తల్లి నేత్రాలను దానం చేసేందుకు ముందుకొచ్చారు. సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారుడు నూక రమేష్ ఆధ్వర్యంలో వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. తల్లి నేత్రదానానికి అంగీకరించిన కుమారులు కనకయ్య, రాజయ్య, కోడళ్లు శోభారాణి, రాజ్యలక్ష్మి ,కుమార్తె సుగుణ, అల్లుడు బానయ్యలను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, గంట వెంకట రమణారెడ్డి,లగిశెట్టి చంద్రమోళి, భీష్మాచారి, కొండ సమ్మయ్య,వెల్దీ కవిత అనంతరాములు, శివ పటేల్,కేఎస్ వాసు తదితరులు అభినందించారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు వరం: మంత్రి అడ్లూరి

ధర్మపురి, ప్రభాతవార్త



:పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాలకు వరంగా మారిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. ధర్మపురి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు మంత్రి ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సొంత ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ గృహ నిర్మాణానికి చేయూత అందిస్తోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత నివాసం కల్పించడంతో పాటు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి రోజున ఆమె పేరుతో అమలవుతున్న పథకం కింద లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాసరపు బాలగౌడ్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

ఐకేపీ కొనుగోలు కేంద్రానికి విద్యుత్ సొకర్యం

మంత్రి అడ్లూరి చొరవతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

గొల్లపల్లి, అక్టోబర్ 31 (ప్రభాతవార్త)



:మండలంలోని ఇస్రాజ్‌పల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద విద్యుత్ సొకర్యం లేక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ చొరవ తీసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన మంత్రి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి కొనుగోలు కేంద్రానికి విద్యుత్ సొకర్యం కల్పించడంతో పాటు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు శనివారం విద్యుత్ శాఖ అధికారులు కొనుగోలు కేంద్రం వద్ద విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. త్వరలోనే విద్యుత్ విద్యుత్ నియంత్రిక ఏర్పాటు చేయడంతో పాటు హైమాస్ట్ లైట్లను సైతం ఏర్పాటు చేయనున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు.విద్యుత్ సొకర్యం కల్పించిన మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌కు రైతులు, స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీర గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, రైతు సంఘం అధ్యక్షుడు సాన రవీందర్, రైతులు బైరం ఐలయ్య, ఒప్పుల లచ్చయ్య, మచ్చ నారాయణ, బైరం రాజన్న, మూతి వెంకటేష్, గుర్రం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త



రామగుండం ఆర్ జి త్రీ లోని!!!అన్ని గనులు ఓసిపి1, ఓసిపి 2, ఏ ఎల్ పి, సిహెచ్ పి మరియు డిపార్ట్మెంట పైన ఏఐటియుసి 107 ఆవిర్భవ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ జి త్రి వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఎమ్మార్సీ రెడ్డి , అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ!!డిటి రావు హాజరై వారు మాట్లాడుతూ ఏఐటియుసి 1920 అక్టోబరు 31న అప్పటి బొంబాయి (ప్రస్తుత ముంబై) నగరంలోని ఎంపైర్ థియేటర్‌లో జరిగిన ఒక అఖిల భారత సదస్సులో అధికారికంగా స్థాపింబడిందని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐ టియుసి అనేది భారతదేశంలోనే అత్యంత పురాతనమైన మరియు మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘాల సమాఖ్య అని ప్రస్తుతం దేశంలో కోట్ల మంది సభ్యులతో కార్మికుల హక్కులు, కనీస వేతనాలు మరియు ఉద్యోగ భద్రత కోసం పోరాడుతున్న అతిపెద్ద కార్మిక సంఘాలలో ఏఐటీయూసీ మొట్ట మొదటి స్థానం లో కొనసాగుతుందని పిలుపినిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్ని గనుల పిట్ కార్యదర్శిలు,ఈ గంగాధర్ ,మల్లేష్ , ఎం. సురేష్ , జి. శ్రీనివాస్ నాన్ ఆపరేషన్ ఫిట్ సెక్రెటరీలూ ఎన్, రమేష్ , ఏ.పోచయ్య, మీడియా ఇంచార్జ్ పరిపూర్ణ చారి ,ఆర్గనైజ్ సెక్రెటరీ రంజిత్ మరియు అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు, అన్ని కమిటీ మెంబర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.